APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 10-11-2024 | సంపుటి : 15 | సంచిక : 127 | పేజీలు : 12 | వెల : 5/-



కీచక ఉపాధ్యాయుడిపై చర్యలేవి?

2లో



అమ్మాపురం ఆలయానికి సీఎం రేవంత్!

2లో

## 11 నెలల్లోనే ప్రభుత్వం విఫలం



- ప్రజాస్వామ్యంలో గెలవాల్సింది ప్రజలు
- ఏం కోల్పోయారో వారికి అర్థమైతోంది
- ఎట్టకేలకు బయటకొచ్చిన కేసీఆర్!
- రేవంత్ పాలనపై కేసీఆర్ వాగ్బాణాలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

11 నెలల కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని కేసీఆర్ విమర్శించారు. రేవంత్ సర్కార్ పై అన్ని వర్గాల్లోఅసంపూర్తి ఉన్న న్నారు. మనం అందరం కలిసికట్టుగా పనిచేస్తే వచ్చే ఎన్నికల్లో వందకు వంద శాతం ప్రభుత్వం మనదేనని ధీమా వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ ఆధ్వర్యంలో కేసీఆర్‌ను ఎర్రవల్లిలోని ఆయన ఫామ్‌హౌజ్‌లో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ నేతలు కలిశారు. సినిమా ప్రొడ్యూసర్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, సినీ ఆర్టిస్ట్ రవితేజ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కేసీఆర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

**ప్రజాస్వామ్యంలో గెలవాల్సింది ప్రజలు**

ఈ సందర్భంగాకేసీఆర్ మాట్లాడారు. జరుగుతున్నది అందరికీ తెలుసు అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు గెలవాలని తాను గతంలో అనేక ఎన్నికల సభల్లో చెప్పానని గుర్తు చేశారు. అంతే ప్రజలు పొరపాటున ఏదో ఓ మాయలో పడి గాలికి ఓటెస్తే వారికే నష్టం,కష్టం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు అదే జరుగుతోందన్నారు. ఎన్నికల్లో ఓడిపోయినంత మాత్రాన బీఆర్ఎస్ కు వచ్చిన

మిగతా 2వ పేజీలో...



- ఫార్ములా ఈ రేస్‌లో నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు
- క్రీడల కోసం ప్రభుత్వాలు ఖర్చు పెడతాయని కేటీఆర్ క్లారిటీ
- కుండబద్దలు కొట్టిన ప్రకటనతో ప్రభుత్వం డిఫెన్స్‌లో పడిందా?
- ప్రజల్లో వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనల్లో రేవంత్ టీం వెనక్కి!

## రేవంత్ ప్లాన్ బెడిసికొట్టిందా?

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

గత బీఆర్ఎస్ హయాంలో అప్పటి మున్సిపల్ శాఖమంత్రిగా పనిచేసిన కేటీఆర్ ఫార్ములా ఈ రేస్ కోసం రూ. 55 కోట్లు ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించిన విషయం తెలిసిందే! దీనిపై ప్రస్తుతం విచారణ జరుగుతోంది. ఈ కేసులో కేటీఆర్ అరెస్టు అంటూ వార్తలు వస్తున్న నేపథ్యంలో కేటీఆర్ ప్రెస్‌మీట్ పెట్టి కుండబద్దలు కొట్టారు. దీంతో కాంగ్రెస్ పార్టీ డిఫెన్స్‌లో పడినట్లు సమాచారం. ఇప్పుడు కేటీఆర్‌ను అరెస్టు చేస్తే ప్రజల్లో వ్యతిరేకత వస్తుందని ఆలోచిస్తున్నట్లు

మిగతా 2వ పేజీలో...



### కేటీఆర్ అరెస్టు ఆపుతుంది ఆయనే!


- ఆ ఒక్కరు ఓకే అంటే జైలుకే
- మలేషియా వెళ్లాల్సి ఉన్నా రద్దుచేసుకున్న కేటీఆర్
- శనివారం అరెస్టు ఖాయమన్న ప్రచారం

2లో

## సర్కారు సంబరాలు!



- ఈ నెల 14 నుంచి మొదలు
- డిసెంబర్ 9వరకు నిర్వహణ
- ప్రజాపాలనోత్సవాలుగా పేరు
- డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి



**హైదరాబాద్ - నీలగిరివార్త :**

రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం పూర్తి అవుతున్నందున ఈ నెల 14 వ తేదీ నుండి డిసెంబర్ 9 వ తేదీ వరకు 26 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. ఈ ఉత్సవాల నిర్వహణపై ఏర్పాటు చేసిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన నేడు సచివాలయంలో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె. కేశవరావు, వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర సాహిత్య అకాడమీ అధ్యక్షురాలు అలేఖ్య పుంజాల, ప్రజాకవి జయరాజ్, వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్బంగా డిప్యూటీ సి.ఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం ఈ సంవత్సర కాలంలో దేశంలోని మరే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేని ఎన్నో విప్లవాత్మక, ఊహకు అందని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమాలను షో కేస్ చేస్తూ, ప్రభుత్వ విజన్ ను తెలియచేసేవిధంగా ఈ కార్యక్రమాలను రూపొందిస్తున్నామని వివరించారు. ఈ 26 రోజుల కార్యక్రమాల్లో ప్రభుత్వ గ్యారెంటీ పథకాలైన మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 లేక్ గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్య శ్రీ, ఇందిరా మహిళా శక్తి తదితర పథకాలతోపాటు, ప్రభుత్వం అమలుచేస్తున్న అనేక అధివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై చైతన్య పరుస్తామని తెలిపారు. ఇప్పటికే 50 వేల ఉద్యోగాలను ఇవ్వడం జరిగిందని, దాదాపు రూ. 18 వేల కోట్ల

మిగతా 2వ పేజీలో...

## ఎక్కడుంటే అక్కడే!



- చిరునామా ఉన్నచోటే ఉండాలని లేదు
- సమాచారం ఇవ్వడంలో అపోహలొద్దు
- సర్వేపై సందేహాలకు సర్కారు జవాబు
- రాష్ట్రంలో మొత్తం కుటుంబాలు 1,17,44,954

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

ఈరోజు నుంచి తెలంగాణలో రెండో దశ సమగ్ర కుటుంబసర్వేకార్యక్రమం ప్రారంభమైంది. కుటుంబ సభ్యుల వివరాలను అధికారులు ఇంటి వద్దకే వచ్చి సేకరించనున్నారు. సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ,కులాల సమాచారాన్ని అధికారులునమోదు చేసుకుంటారు. అయితే ఉద్యోగాల నిమిత్తం సొంత గ్రామాన్ని వదిలి వేరే ప్రాంతంలో ఉంటున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం కాస్ట్ వెసలుబాటు కల్పించింది. ప్రజలు ఎక్కడైతే ఉంటే అక్కడే తమ వివరాలను సమర్పించవచ్చని పేర్కొంది. కాగా గత కొన్ని రోజులుగా ఆధార్ కార్డు మీద ఉన్న అడ్రెస్ దగ్గరికివెళ్తేనే వివరాలనుఅధికారులు నమోదు చేసుకుంటారని జరుగుతున్న ప్రచారంపై రాష్ట్ర ప్రణాళికశాఖ స్పందించింది. ఆ ప్రచారాన్ని ఖండించింది.


**ఎలాంటి అనుమానం వద్దు**

ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు

మిగతా 2వ పేజీలో...

### సర్వేలో చేదు అనుభవం!

ఎన్యుమరేటర్లపై కుక్కను వదిలిన వైనం



2లో

### సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను!

- క్లిక్ చేస్తే ప్రమాదకర యాప్‌లు డౌన్‌లోడ్
- ఇక అంతే సంగతులు! తస్మాత్ జాగ్రత్త!

2లో





2లో

### దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఊసేది?

- దళిత ఉద్యోగుల ఐక్యవేదిక ఆవేదన
- మత స్వేచ్ఛ.. మానవ ప్రాథమిక హక్కు : గద్దపాటి విజయరాజు
- మత స్వేచ్ఛ.. వ్యక్తుల హక్కులను రక్షిస్తుంది : కె.సెల్వాన్ రాజ్
- సమాజానికి మతం ఎంతో ముఖ్యమైనది : పాలపర్తి విజేష్ రాజ్

# సర్వేలో చేదు అనుభవం!

**ఎన్యుమరేటర్లపై కుక్కను వదిలిన వైనం**


**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



సమగ్ర కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లకు చేదు అనుభవం ఎదురైంది. బంజారాహిల్స్ లోని అరోరా కాలనీలో ఒక ఇంటికి వెళ్లిన ఇద్దరు మహిళ ఎన్యుమరేటర్లపై ఇంటి య-జమానులు కుక్కలను వదిలారు. అంతేకాక వారితో దుర్భాషలాడి సర్వే చేయకుండా అడ్డుకున్నారు. బంజారాహిల్స్ లోని గతి పాఠశాలలో ఉపాధ్యాయులుగా అపురూప, రమ్యశ్రీ పని చేస్తున్నారు. సర్వే చేయటానికి వెళ్లగా వారికి ఇలాంటి చేదు అనుభవం ఎదురైంది.

# సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



ఒకవేళ నిజమేనని నమ్మి వీటిని క్లిక్ చేస్తే ప్రమాదకర యాప్‌లు డౌన్‌లోడ్ అవుతాయని తెలిపారు. తద్వారా ఫోన్ పూర్తిగా నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లి ఫొటోలు, బ్యాంకు ఖాతా నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లి మనకు వచ్చే కాల్స్‌ను కూడా నేరస్థులు వినే అవకాశం ఉందన్నారు.హబ్యాంకు ఖాతా నుంచి డబ్బు కొట్టేయడం, వ్యక్తిగత ఫోటోలతో బెదిరింపులకు దిగడంవంటివి జరుగుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సమగ్ర కుటుంబ సర్వేపై సైబర్ నేరగాళ్ల కన్ను పడింది. ఆన్‌లైన్‌లో సర్వే, డిజిటల్‌గా కొన్ని పత్రాలు పంపాలంటూ నేరస్థులు మోసగించేందుకు ప్రయత్నిస్తున్నారు సర్వేలో భాగంగా కాల్ చేశామని, అడిగిన పత్రాలు ఇవ్వాలంటూ కాల్స్ వస్తున్నట్లు సైబర్‌క్రైమ్ పోలీసులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ వివరాల నమోదు ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఏ ఒక్క అవకాశాన్ని వదలడం లేదు. ఇటీవల మూసీ సుందరీకరణ ప్రాజెక్టులో భాగంగా నిర్వాసితులకు పరిహారం పేరుతో మోసగించేందుకు ప్రయత్నించారు. హైదరాబాద్‌లోని కొందరికి ఏపీకే ఫైళ్లు పంపించారు.నేరగాళ్లు ఇప్పుడు కుటుంబ సర్వేను అస్త్రంగా మార్చుకున్నారు. ఈ తరహా మోసాలపై ఇప్పటివరకూ కేసులు నమోదవ్వకున్నా సర్వే పేరుతో వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలను ఎట్టి పరిస్థితుల్లో నమ్మొద్దని పోలీసులు ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సర్వేలో భాగంగా ప్రభుత్వ సిబ్బందినేరుగా ఇళ్లకువచ్చిమాత్రమే వివరాలు నమోదు చేసుకుంటారు. ఎలాంటి పత్రాలు తీసుకోరు. పని ఒత్తిడి, వ్యాపారంతో తీరిక లేకుండా ఉండడం,ఇతర ప్రాంతాల్లో పర్యటనల దృష్ట్యా సర్వే ఎప్పుడు పూర్తవుతుందోనని కొందరు ఎదురుచూస్తుంటారు. ఇలాంటి వారినే సైబర్ ముఠాలు లక్ష్యంగా చేసుకునే అవకాశముంది. నేరగాళ్లు కుటుంబ సర్వేలో భాగంగా కాల్ చేస్తున్నామని ఆధార్, పాన్ తదితర గుర్తింపు పత్రాలు పంపాలని లేకపోతే తాము పంపించే లింకును క్లిక్ చేసి వివరాలు నమోదు చేసుకోవాలని నమ్మిస్తారని పోలీసులు చెబుతున్నారు

# అమ్మాపురం ఆలయానికి సీఎం రేవంత్!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు ఆయన సొంతజిల్లా మహబూబ్‌నగర్ లో పర్యటన చేయనున్నారు. పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యం. అమ్మాపురం కురుమూర్తి స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేయనున్నారు. రూ.110 కోట్లతో ఘాట్ రోడ్డునిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు.

# ఎక్కడుంటే అక్కడే!

మొదటిపేజీ తరువాయి..

నమోదు చేస్తారనే అనుమానాలు వద్దని తెలిపింది. మీరు ఎక్కడ ఉంటే అక్కడికివచ్చిన అధికారులకు మీ సమాచారాన్ని ఇస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు?, కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్ కార్డులు, సెల్ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్నీ అధికారులకు ఇవ్వాలని సూచించింది. కాగా ప్రజలు. ఆధార్, రేషన్ కార్డు, పట్టాదారు పాసు బుక్, బ్యాంకు పాసు బుక్ వంటివి అందుబాటులో ఉంచుకోవాలని సూచించింది. ఇవి అందుబాటులో ఉంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు చెప్పారు.

**సమాచారంపై అపోహలొద్దు..**

ఆధార్ కార్డులో చిరునామా ఉన్న చోటికి, సొంతింటికి, స్వగ్రామానికి వెళితేనే కుటుంబ వివరాలు నమోదు చేస్తారనే అనుమానాలు వద్దని తెలిపింది. మీరు ఎక్కడ ఉంటే అక్కడికి వచ్చిన అధికారులకు మీ సమాచారాన్ని ఇస్తే సరిపోతుందని స్పష్టం చేసింది. కుటుంబంలో ఎంత మంది ఉన్నారు?, కుటుంబ సభ్యుల వ్యక్తిగత ఆధార్ కార్డులు, సెల్ ఫోన్ నంబర్లు, ప్రశ్నపత్రంలో అడిగిన వివరాలన్నీ అధికారులకు ఇవ్వాలని సూచించింది. కాగా ప్రజలు ఆధార్, రేషన్ కార్డు, పట్టాదారు పాసు బుక్, బ్యాంకు పాసు బుక్ వంటివి అందుబాటులో ఉంచుకోవాలని సూచించింది. ఇవి అందుబాటులో ఉంటే సర్వే కోసం వచ్చిన గణకులకు త్వరగా సమాచారం ఇవ్వవచ్చని అధికారులు చెప్పారు.

**రాష్ట్రంలో మొత్తం కుటుంబాలు 1,17,44,954**

ఈ నెల 6 నుంచి 8 వరకు ఇంటి నంబరు, యజమాని పేరు నమోదు సర్వే పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. 150 నుంచి 175 ఇళ్లను ఒక్కో గణకుడికి అధికారులు కేటాయించారు. మొత్తం మూడు రోజులపాటు వీరు ఇంటింటికి వెళ్లి నంబర్ల నమోదుకు చేశారు. కాగా సర్వే చేసేవాళ్లకు ప్రభుత్వం కేవలం మూడు రోజుల సమయం మాత్రమే ఇచ్చింది. నిన్నటితో ఈ ప్రక్రియని సర్వేయర్లు విజయవంతంగా పూర్తి చేశారు. ఈరోజు నుంచి ప్రతి ఇంటికీ వెళ్లి ప్రతి కుటుంబంలోని సభ్యులందరి సమగ్ర వివరాల నమోదు చేయనున్నారు. ఈ నెలాఖరు వరకు ప్రభుత్వం సమయం ఇచ్చింది. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 1,17,44,954 కుటుంబాలు ఉన్నాయని, అన్ని ఇళ్లను 87,092 ఎన్యూమరేషన్ బ్లాక్లుగా విభజించినట్లు ప్రణాళికశాఖ అధికారులు తెలిపారు.

# రేవంత్ ప్లాన్ బెడిసికొట్టిందా?

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది.ఈ రేస్ కోసం కాకుండా రూ.55 కోట్లు బీఆర్ఎస్ సోషల్ మీడియా కోసం ఖర్చు చేసినట్లు స్లోగన్ మార్చాలని సీఎం రేవంత్ పార్టీ నేతలకు సూచించినట్లు కథనాలు వస్తున్నాయి. క్రీడల కోసం ప్రభుత్వాలు ఖర్చు పెడతాయని మాజీ మంత్రి కేటీఆర్ క్లారిటీ ఇవ్వడంతో పాటు పెట్టుబడులు ఎంతమేర వచ్చాయో? వివరించే ప్రయత్నం చేయడంతో ప్రజల ఆలోచన వైఖరి మారినట్లు సమాచారం. దీంతో కేటీఆర్ అరెస్టుపై రేవంత్ టీం వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది.

# కేటీఆర్ అరెస్టు ఆపుతుంది ఆయనే!

- **ఆ ఒక్కరు ఓకే అంటే జైలుకే..**
- **మలేషియా వెళ్లాల్సి ఉన్నా రద్దుచేసుకున్న కేటీఆర్**
- **శనివారం అరెస్టు ఖాయమన్న పెద్ద ఎత్తున ప్రచారం**
- **కీలక స్థానాల్లో ఉన్న వారిపై చర్యలకు అనుమతి తప్పనిసరి!**
- **తెలంగాణ పాలిటిక్స్‌లో కొంత కాలంగా సాగుతున్న సీరియల్ ఇది.**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను అరెస్ట్ చేస్తారా? చేస్తే ఎప్పుడు చేస్తారు? తెలంగాణ పాలిటిక్స్ లో గత కొన్నిరోజులుగా సాగుతున్న చర్చ ఇది. ఒకదశలో ఈ రోజు అరెస్టు ఖాయమన్న వార్తలు వెలువడ్డ నేపథ్యం. ఇటీవల కేటీఆర్ పై ఎఫ్ఐఆర్ నమోదు చేయడానికి అనుమతి ఇవ్వాలని గవర్నర్ కు ప్రభుత్వం లేఖ రాయడంతో ఈ అంశంపై చర్చ మరింత తీవ్రమైంది. వాస్తవానికి కేటీఆర్ నిన్న మలేషియా పర్యటన కు వెళ్లాల్సి ఉంది. అయితే ఆయన ఆఖరి నిమిషంలో తన పర్యటనను రద్దు వేసుకున్నారు. తాను ఇంట్లోనే సిద్ధంగా ఉన్నానని ప్రభుత్వ ఏజెన్సీ లు ఎప్పుడైనా రావొచ్చని తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. దీంతో కేటీఆర్ అరెస్ట్ అంశం మరింత హాట్ టాపిక్ గా మారింది. మొన్న ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ అరెస్ట్ అంటే తనకు భయం లేదని ఓ రెండు నెలలు జైలులో ఉండి ట్రిమ్ అవుతానని చెప్పుకొచ్చారు. తద్వారా అరెస్టుకు మానసికంగా సన్నద్ధమయ్యానన్న సంకేతాలు ఇచ్చారు కేటీఆర్. మంత్రి పొంగులేటి



సియోల్ పర్యటన ఉన్న సమయంలో రాష్ట్రంలో భారీ అరెస్టులు ఉంటాయని త్వరలో పొలిటికల్ బాంబ్ పేలుతుందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. మొన్న ఖమ్మం పర్యటనలోనూ ఆయన ఈ తరహా వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో అణుబాంబు పేలబోతుందన్నారు. తప్పు చేసింది చిన్న దొరనా? లేక పెద్దదొరనా? ఎవరైనా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. దీంతో కేసీఆర్, కేటీఆర్ లో ఒకరి అరెస్ట్ ఉండబోతుందని పరోక్షంగా చెప్పుకొచ్చారు పొంగులేటి ప్రభుత్వంతో పాటు పొలిటికల్ సర్కిల్స్ లోనూ కేటీఆర్ అరెస్ట్ పై జోరుగా ఊహాగానాలు సాగుతున్న పరిస్థితి విన్పిస్తూనే ఉంది.ఏ క్షణం లో నైనాఆయన అరెస్టు ఉండొచ్చన్న ప్రచారం కొనసాగుతోంది.

**అనుమతి తప్పనిసరి!**

హైదరాబాద్ లో గత ఏడాది నిర్వహించిన ఫార్ములా ఈ-కార్ రేసులో కేటీఆర్ ను అరెస్ట్ చేసే అవకాశం ఉందన్న చర్చ చాలా రోజులుగా సాగుతోంది. అయితే ఇందుకు సంబంధించి కేటీఆర్ పై ప్రీవెన్షన్ ఆఫ్ కరెప్షన్ యాక్ట్ అమలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ చట్టంలోని సెక్షన్ 17 ప్రకారం ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులు తదితర కీలక స్థానాల్లో ఉండివారు తీసుకున్నవిధానపరమైన నిర్ణయాలపై ఈ చట్టం కింద కేసు నమోదు చేయాలంటే సంబంధిత శాఖ అధిపతుల నుంచి పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. మంత్రిగా ఉండి కేటీఆర్ అవకతవకలకు పాల్పడ్డాడని అభియోగాలు ఉండడం తో విచారణకు ప్రభుత్వానికి అధిపతి ఐన గవర్నర్ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఈ మేరకు ప్రభుత్వం ఇప్పటికే గవర్నర్ కు లేఖ రాసింది. అయితే నిబంధనల ప్రకారం గవర్నర్ అంగీకారం తెలపడానికి మూడు నెలలు సమయం తీసుకోవచ్చు. గ్రేస్ పీరియడ్ కింద మరో నెల రోజులు సమయం తీసుకోవచ్చు. ఈ లోగా ఎప్పుడైనా గవర్నర్ తన సమ్మతి తెలియజేయవచ్చు. అయితే ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప సాధారణంగా గవర్నర్లు ఇలాంటి విచారణకు అంగీకారం చెబుతుంటారు. ఈ నేపథ్యంలో త్వరలోనే విచారణకు అంగీకారం చొప్పొచ్చనే ప్రచారం సాగుతోంది. గవర్నర్ ఓకే చెప్పిన వెంటనే ఏసీబీ ఈ వ్యవహారంలో కేటీఆర్ పై కేసు నమోదు చేసి మరింత దూకుడుగా వెళ్లే అవకాశం ఉందన్న ప్రచారం సాగుతోంది. అనంతరం కేటీఆర్ అరెస్ట్ అవుతారన్న చర్చ కూడా సాగుతోంది.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఊసేది?

- **దళిత ఉద్యోగుల ఐక్యవేదిక ఆవేదన**
- **మత స్వేచ్ఛ.. మానవ ప్రాథమిక హక్కు : గద్దపాటి విజయరాజు**
- **మత స్వేచ్ఛ.. వ్యక్తుల హక్కులను రక్షిస్తుంది : కె.సెల్వాన్ రాజ్**
- **సమాజానికి మతం ఎంతో ముఖ్యమైనది : పాలపర్తి విజేష్ రాజ్**
- **భారతదేశంలో మత స్వేచ్ఛ దిగజారుతుంది : బిషప్ సంసన్**

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) - నీలగిరివార్త :**

స్వేచ్ఛ అనేది ప్రజలందరికీ మనస్సాక్షిని రక్షించే ప్రాథమిక మానవ హక్కు అంటూ ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు " గద్దపాటి విజయ రాజు " పేర్కొన్నారు.వివరాల్లోకెళ్తే శనివారం నాడు ఒంగోలు పట్టణంలో గల ఎన్టీఆర్ కళా క్షేత్రం వేదికగా " రిటైర్డ్ చీఫ్ జస్టిస్ కె.జి.బాలకృష్ణన్ కమిషన్ పై చర్చ అనే అంశం పై ప్రకాశంజిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి " దళిత ఉద్యోగుల ఐక్యవేదిక " ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు " గద్దపాటి విజయరాజు " పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి విజయరాజు మాట్లాడుతూ మత స్వేచ్ఛ అనేది భారత రాజ్యాంగంలో లిఖించబడిన ప్రాథమిక మానవ హక్కు అని,మత స్వేచ్ఛ అనేది మానవుడు నమ్మే దానిపై,ఆలోచించడానికి, వ్యక్తీకరించడానికి మరియు చర్య తీసుకోవడానికి అనుమతిస్తుందన్నారు. అంతేకాకుండా మత మార్పిడి చేసుకున్నందుకు మౌలిక హక్కులు కోల్పోవడం అసమానతలకు దారితీస్తుందన్నారు. అంతేకాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ కూటమి



ప్రభుత్వం ప్రకటించినట్లుగా "దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా హామీని నిలబెట్టుకోవాలి అని డిమాండ్ చేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా ఈ అంశం పై తమ ద్వంద వైఖరి మానుకొని దశాబ్దాలుగా వివక్షకు గురవుతున్న దళితలుకు న్యాయం జరిగేంతవరకు ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ తరపున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పై ఒత్తిడి తెచ్చే విధంగా అన్ని రకాల ఆందోళన కార్యక్రమాలను చేపడతామంటూ ఆయన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు.అనంతరం విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి " కె.సెల్వాన్ రాజ్ " మాట్లాడుతూ మత స్వేచ్ఛ అన్ని సమూహాలు మరియు వ్యక్తుల హక్కులను రక్షిస్తుందన్ని,మతపరమైన స్వేచ్ఛ లేదా మనస్సాక్షి స్వేచ్ఛ,విభిన్నసమాజం యొక్క ఆరోగ్యానికి కీలకమన్నారు.తదుపరి ఉన్నత విద్యావంతులు,దళిత యువకిశోరం " పాలపర్తి.విజేష్ రాజ్ " మాట్లాడుతూ మత స్వేచ్ఛ అనేది నేటి భావితరాల సమాజానికి మతస్వేచ్ఛ ఎంతో ముఖ్యమైనదన్ని,మత స్వేచ్ఛ హక్కు అనేది భారతదేశ ప్రతి పౌరునికి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 - 28 ద్వారా హామీ ఇవ్వబడిన ప్రాథమిక హక్కు అంటూ,భారతదేశంలో నివసించే ప్రతి వ్యక్తి లేదా సమాజం ఎలాంటి సామాజిక, చట్టపరమైన,రాజకీయ లేదా మరే ఇతర రకాల జోక్యం లేకుండా ఏ మతన్నైనా అనుసరించాలి,ఆచరించాలి, గమనించాలి మరియు పూజించాల్సిందే అంటూ ఆయన పేర్కొన్నారు.చివరగా " బిషప్ సంసన్ " మాట్లాడుతూ భారతదేశంలో మత స్వేచ్ఛ దిగజారుతుందని గతంలోనే యుఎస్ ఫెడరల్ గవర్నమెంట్ కమిషన్ ఆరోపించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తూ,ఈ క్రమంలో భారతదేశాన్ని "ప్రత్యేక ఆందోళన కలిగిన దేశం"గా పేర్కొన్నబడినట్లుగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగసంఘాల నాయకులు విద్యుత్ శాఖ డి.ఈ.ఈ.సుధీర్, పాలపర్తి ఆల్బర్ట్ మాథ్యూస్, పాస్టర్ గూడూరి రవి కుమార్, కే.డేవిడ్ రాజ్, కే పెద్దన్న,మిఫ్ ఏసుదాస్, విజయేంద్ర బహుజన, రాయపాటి జగదీష్, పాలపర్తి మోహన్, పాస్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# 11 నెలల్లోనే ప్రభుత్వం విఫలం

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బందేమీ లేదన్నారు. శూన్యంలో నుంచి సునామీ సృష్టించిన చరిత్ర తమదన్నారు.

**ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థం అయింది**

ప్రజలు ఏం కోల్పోయారో వారికి అర్థం అయ్యిందన్నారు. తాము 10 శాతమే హామీలు ఇచ్చామన్నారు. మేనిఫెస్టోలో చెప్పిన హామీల కన్నా కూడా 90 శాతం ఎక్కువగా అమలు చేసిన చరిత్ర తమదన్నారు. ప్రజలు మీకు అవకాశం ఇచ్చింది సేవ చేయడానికి అని కాంగ్రెస్ సర్కార్ ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అంతే కానీ కూలగొడతామంటూ పిచ్చిగా మాట్లాడొద్దని ఫైర్ అయ్యారు. ప్రభుత్వం అంటే అందరినీ కాపాడాలి కానీ భయపెట్టొద్దన్నారు.

**ఎట్టకేలకు బయటకొచ్చిన కేసీఆర్!**

కాళేశ్వరం, పవర్ కమిషన్ల విచారణ, హైడ్రా నేపథ్యంలో ఆందోళనలు, ఫోన్ ట్యాపింగ్ కేసు, ఫార్ములా ఈ రేసులో కేటీఆర్ పేరు రావడం అంశాలు రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తున్నా కేసీఆర్ నోరు విప్పకపోవడం చర్చనీయాంశమైంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత మళ్లీ పార్లమెంట్ ఎన్నికల వరకు కేసీఆర్ బయటకు రాలేదు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా అనంతరం మళ్లీ సైలెంట్ అయిపోయారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు అసెంబ్లీకి వచ్చినా ఆ తర్వాత మళ్లీ సభకు రాలేదు. దీంతో అప్పటి నుంచి కేసీఆర్ మళ్లీ ఎప్పుడు బయటకు వస్తారు? అన్న చర్చ తెలంగాణ పాలిటిక్స్ లో జోరుగా సాగుతోంది. అయితే ఎట్టకేలకు ఈ రోజు కేసీఆర్ బయటకు రావడంతో ఆయన ఇక మళ్లీ యాక్టీవ్ అవుతారా? అన్న చర్చ మొదలైంది.

# సర్కారు సంబరాలు!

మొదటిపేజీ తరువాయి..

రూపాయల వ్యవసాయ రుణాల మాఫీ చేయడంతోపాటు మహిళా సంఘాలకు 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను అందచేశామని గుర్తు చేశారు. మూతపడిన కమలాపూర్ రేయాన్స్ పరిశ్రమను 4వేల కోట్లతో పునరుద్ధరించబోతున్నాము అని తెలిపారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మ దినం రోజున ప్రారంభమయ్యే ఈ ప్రజా విజయోత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, చివరి రోజైన డిసెంబర్ 9 న హైదరాబాద్ నగరంలో వేలాది మంది కళాకారులతో ప్రదర్శనలు, లేజర్ షోలు, క్రాకర్స్ ప్రదర్శన తదితర కార్యక్రమాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో తెలంగాణా పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా నిర్వహించిన గ్రూప్ 4 పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేయడం జరుగుతుందని, వివిధ శాఖలకు సంబందించిన పాలసీ విధానాలను ప్రకటిస్తామని వివరించారు. పలు కంపెనీలతో పరిశ్రమల ఏర్పాటుకు ఒప్పందాలు కుదుర్చడం, స్పోర్ట్ యూనివర్సిటీకి ఫౌండేషన్,16 నర్సింగ్ కళాశాలలు, 28 పారా మెడికల కళాశాలల ప్రారంభోత్సవం, ఉస్మానియా ఆసుపత్రి నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశామని భట్టి విక్రమార్క వెల్లడించారు. కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ప్రారంభం ఉంటుందని అన్నారు అదేవిధంగా, పోలీస్ శాఖ ద్వారా డ్రగ్స్ వ్యతిరేక కార్యక్రమాలు, డాగ్ షోలు, పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలను కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని సంబంధిత శాఖల కార్యదర్శులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ముఖ్య కార్యదర్శులు రవీ గుప్త, క్రిస్టినా జోంగ్తు, ఎం. శ్రీధర్, కార్యదర్శి దాసరి హరిచందన, లోకేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కీచక ఉపాధ్యాయుడిపై చర్యలేవి?

- **డాక్టర్ చిలక అనిల్ కుమార్**
- **చిన్నారిపై లైంగిక దాడి పట్ల పోలీసుల చర్యలేవి : షేక్ సైదా**
- **బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా : మల్లికార్జున**
- **కీచక ఉపాధ్యాయుడిపై డీఈఓకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు**

**బ్యూరో ఇంచార్జ్ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్)- నీలగిరివార్త:**

విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు వక్రబుద్ధి పోయాడు. విద్యార్థుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడ్డారు. విషయం తెలిసిన తల్లిదండ్రులు బాలికను మెరుగైన వైద్యం కోసం ఒంగోలు రిమ్స్ తరలించి, అనంతరం టంగుటూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటన జరిగి నేటికీ మూడు రోజులు దాటినప్పటికీ ఇటు విద్యా శాఖలోనూ,ఇటు పోలీసు యంత్రాంగం నుండి బాధిత విద్యార్థికి ఎటువంటి న్యాయం జరగకపోవడంతో బాధిత విద్యార్థి తల్లిదండ్రులు కాంగ్రెస్ పార్టీ నేతలకు సమాచారం అందించగా, వెంటనే జరిగిన అత్యాచార ఘటన పై పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగపు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిలక అనిల్ కుమార్ ఒంగోలులో పర్యటించి చికిత్స పొందుతున్న బాధిత దళిత విద్యార్థిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులతో సంప్రదించిన అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా డాక్టర్ చిలక అనిల్ కుమార్ మాట్లాడుతూ ప్రకాశంజిల్లా టంగుటూరు మండలం కారుమంచి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న 10 సంవత్సరాల పేద వ్యవసాయ కూలీ బిడ్డ దళిత బాలిక పై గత మూడు రోజుల క్రితం మధ్యాహ్న భోజన సమయంలో క్లాస్ రూమ్ లోనే అత్యాచారం చేసిన ఉపాధ్యాయుని వెంటనే అరెస్టు చేయాలని అతని విధుల నుంచి శాశ్వతంగా తప్పించాలని కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు షేక్ సైదా మాట్లాడుతూ నాలుగో తరగతి విద్యార్థిని పై అత్యాచారం చేసిన దోషులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కఠినంగా శిక్షించాలని ఆయన పేర్కొన్నారు. చివరగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున మాట్లాడుతూ అభం శుభం తెలియని చిన్నారి పసిబిడ్డను పైశాచికంగా రక్తం స్రావం వచ్చే విధంగా బలాత్కరించడం దుర్మార్గమైన చర్య అని ఆయన మండిపడ్డారు. తమకు మొదటగా బాలికను పరామర్శించడానికి కూడా పోలీసులు అనుమతించకపోవడం సమంజసం కాదని ఇది వ్యక్తి స్వేచ్ఛని హరించడమేనని,ఈ ఘటన జరిగి నేటికీ మూడు రోజులైనా కేసు నమోదు చేయక పోవడం పోలీసుల అలసత్వానికి, రాజకీయ జోక్యానికి నిదర్శనమని



మల్లికార్జున పేర్కొన్నారు. ఇప్పటికైనా బాధిత దళిత విద్యార్థిని కుటుంబానికి న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మనం ప్రసన్న రాజు,మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ ,పయనం మధు, ప్రసాద్,హరీష్

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు ఆదివారం 10-11-2024




# శ్రీశైలం వెళ్లే భక్తులకు, అయ్యప్ప స్వాములకు, అన్నదాన కార్యక్రమం ప్రారంభం



పెద్దదోర్నాల నీలగిరి వార్త .నవంబర్ 9.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, శ్రీశైలం వెళ్లే రహదారిలో, నీలంపాటి అమ్మవారి గుడి కి తూర్పు భాగంగా ఎదురుగా, తిమ్మాపురం గ్రామానికి చెందిన మండ్ల.వెంకట రంగయ్య స్వామి, ( బ్రహ్మం స్వామి), తన సొంత నిధులతో అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని 2023 సంవత్సరము మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని ప్రతిష్ట చేశారు. నిత్యము పూజలు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కార్తీక మాసం పురస్కరించుకొని శ్రీశైలం వెళ్లే భక్తులకు, అయ్యప్ప,భవాని స్వాములకు,యాత్రికులకు వరకు అన్నదాన కార్యక్రమాన్ని శనివారము మండ్ల. వెంకట రంగయ్య స్వామి ( బ్రహ్మం స్వామి),ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట రంగయ్య స్వామి మాట్లాడుతూ ప్రతి శనివారము భక్తుల కొరకు,అయ్యప్ప స్వాములు,భవాని,యాత్రికుల కొరకు,అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ప్రతి శనివారం రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిహెచ్. పుల్లారావు, కాలువ. వెంకటేశ్వర్లు, ఎం. రాములు,గొట్టాలపల్లి. వెంకటేశ్వర్లు. అయ్యప్ప స్వాములు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

# రైతు కుటుంబాన్ని ఆదుకొని ఆర్థిక సాయం అందించాలి

### రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకట్రామిరెడ్డి



పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 9.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, కొత్తూరు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి. కృష్ణారెడ్డి అప్పుల పాలై చనిపోయాడు. మరియు రెండు నెలల క్రితం అప్పుల బాధ తట్టుకోలేక మార్కాపురం లోని కంభం సెంటర్లో కృష్ణారెడ్డి భార్య సాయి లీలావతి పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నారు. గత సంవత్సర కాలంలో లీలావతి అమ్మగారైన ఆత్మ కూరి. మధు అనేక చోట్లకు తిరిగి జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రికి అర్జీలు ఇచ్చినారు. కానీ పరిష్కారం కాలేదు. పెద్ద దోర్నాల తాసిల్దార్ కు, మండల వ్యవసాయ శాఖ అధికారి లు ఎంక్వైరీ ( విచారణ) చేసుకొని వెళ్లారు. కానీ ఇప్పటికీ ప్రభుత్వానికి నివేదిక పంపించలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపి రైతు ఆత్మహత్య గా నమోదు చేసి 5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించాలని, కాంగ్రెస్ పార్టీ,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి. వెంకట్రాంరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి దుగ్గెంపూడి. తిరుపతిరెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరి మధు, కుమార్తె,తదితరులు ఉన్నారు.

# ఎమ్మిగనూరు పట్టణ సీఐ బదిలీ పై ఖండన తెలిపిన మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి





ఎమ్మిగనూరు నీలగిరి వార్త (9 నవంబర్ )

ఎమ్మిగనూరు పట్టణ సిఐ రాజకీయ నాయకులకు వత్తాసు పలకకుండా, ఎవరితో ఎక్కువగా మాట్లాడకుండా ప్రజల సమస్యను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా నిజాయితీగా పనిచేయడం పై హర్షం వ్యక్తం చేస్తున్నమని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల. నరసన్న అన్నారు. అలాంటి ఎమ్మిగనూరు పట్టణ సీఐ ప్రజలకు నిజంగానే ఒక నాలుగవ సింహం వచ్చిందని ప్రజల సంతోషం వ్యక్తం చేసే లోపు గానే పట్టణ సీఐ బదిలీ చేయడం చాలా బాధాకరమని దీనిని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులగా ఖండిస్తున్నామని మాల మహానాడు మాల. నరసన్న, మాల. రాజోలప్ప, ఎద్దుల చెన్నయ్య లు తెలిపారు. నీతి, నిజాయితీ గల పట్టణ సీఐ బదిలీ పంపితే సహించమని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# పెద్ద దోర్నాల్లో బౌద్ధ దమ్మ దీక్షా ఉత్సవం కర్ర పత్ర ఆవిష్కరణ

పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 9.

ది బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా, ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీన ఆదివారం జరుగు బౌద్ధ దమ్మ దీక్షా ఉత్సవ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమం శనివారం దోర్నాల్లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ది బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ఎడ్లూరి. మహేష్ నాగ, బి ఎస్. ఐ. జిల్లా ఆర్గనైజ%శీ%గ్ సెక్రటరీ చింతగుంట్ల. బాబు, బి. ఎస్. ఐ. జిల్లా నాయకులు యు. ఆనంద్ సాయి, బి. రాజేష్, మరియు ఆ ప్రాంతాల నాయకులు, ప్రజలు పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ స్థాపించిన ది బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఒంగోలులో డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ భవనము నందు ఈనెల 24వ తేదీ ఆదివారం రోజు జరుగు బౌద్ధ దమ్మ దీక్ష ఉత్సవ కార్యక్రమానికి ప్రజలందరూ పాల్గొనాలని అన్నారు. డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన బౌద్ధ మార్గంలో నడవాలని, బౌద్ధడమ్మ దీక్ష ఉత్స వ%శీ% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.




# ఆత్మకూరు నుండి దోర్నాలకు వచ్చే నల్లమల ఘాట్ రోడ్డును విస్తీర్ణం చెయ్యాలి

### ప్రజల ప్రాణాలు కాపాడాలి

### చెంచులు అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ బైరెడ్డి శబరి కి వినత పత్రం.





పెద్ద దోర్నాల నీలగిరి వార్త నవంబర్ 9.

ఆత్మకూరు నుండి దోర్నాలకు వచ్చే నల్లమల ఘాట్ రోడ్ లో ప్రయాణిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడాలని, నల్లమల ఘాట్ రోడ్డును విస్తరణం చేయాలని, చెంచుల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ బైరెడ్డి శబరికి వై ఆశీర్వాదం, బి లక్ష్మయ్య లు వినతి పత్రాన్ని అందజేశారు. శ్రీశైలం పర్యటనలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్రబాబు నాయుడు, శ్రీశైలానికి వచ్చిన సందర్భంగా నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి కి సిపిఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా, ఐ.ఎఫ్. టి.యు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వై.ఆశీర్వాదం. మండల సెక్రెటరీ లక్ష్మయ్య, లు వినతి పత్రాన్ని అందజేశారు. నల్లమల ఘాట్ రోడ్డును విస్తరణము చేయాలని మరియు దోర్నాల శ్రీశైలం నల్లమల ఘాట్ రోడ్ లో విస్తరణం చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని వినతి పత్రంలో కోరారు. మరియు మార్కాపురం నుండి శ్రీశైలం, శ్రీశైలం నుండి హైదరాబాదుకు రైల్వే లైన్ ఏర్పాటు చేసే విధంగా కేంద్రముతో మాట్లాడి చర్యలు చేపట్టాలని, అదే విధంగా దోర్నాల చెక్ పోస్ట్. రాత్రి 9 గంటలు కాకుండా 10 గంటల వరకు పెంచాలని, ఉదయం ఆరు గంటలు కాకుండా ఐదు గంటలకు తగ్గించాలని,మరియు శిఖరం చెక్ పోస్ట్ సమయము ఇలాగే ఉండేలా చూడాలని ఆ విన్నత పత్రములో కోరారు. చెంచు గిరిజన గూడెం లను అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుండి శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టుకు ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించి, చెంచు అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీ బైరెడ్డి శబరిని కోరారు. ఎంపీ బైరెడ్డి శబరి సానుకూలంగా స్పందించి తక్షణమే ఈ సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేష్, మహేష్, విజయ్, తదితరులుపాల్గొన్నారు.

# మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

### డిప్యూటీ డి ఎం హెచ్ ఓ కు వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘ నాయకులు






ఎమ్మిగనూరు నీలగిరి వార్త (9 నవంబర్)

ఎమ్మిగనూరు పట్టణంలోని మెడికేర్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యానికి కల్లుదేవ కుంట గ్రామానికి చెందిన సుజాత (28) అనే గర్భిణి మృతి చెందడం జరిగింది పురిటి నొప్పులతో హాస్పిటల్ కి వచ్చిన గర్భిణీ పై సిజరిన్ లక్ష్యంగా ఎమ్మి గనూరు ప్రభుత్వ హాస్పిటల్ నందుఒప్పంద ప్రాతిపదికన చేస్తున్నటు వంటి అనస్తీసియా డాక్టర్తో సిజరిన్కు ఏర్పాటు చేశారు డాక్టర్ సిజరిన్కు కావలసిన డోసు కంటే తక్కువ మోతాదులో మత్తుమందు ఇవ్వడం ద్వారా సుజాతకు ఆపరేషన్ మధ్యలోనే మేలుకువ వచ్చి ఆపరేషన్ సమయం లోనే గర్భవతికి గుండె పోటు రావడం గమనించిన వైద్యులు ఇతర వైద్యుల సలహా మేరకు కర్నూలుకు తరలించాలని బాధిత కుటుంబానికి చెప్పగా వెంటనే బాధిత కుటుంబం కర్నూలు ఆసుపత్రికి వెళ్లే మార్గమధ్యంలోనే గర్భవతి మరణించినట్టు అక్కడి అధికారులు ధ్రువీకరించడం జరిగింది మృతికి కారణమైన మెడికేర్ హాస్పిటల్ యాజమాన్యంపై గతంలో సైతం వైద్యుల నిర్లక్ష్యానికి గర్భిణీ మృతి చెందిన సంఘటన అందరికీ తెలిసిందే రాజకీయ పలుకుబడితో తనను ఎవరూ ఏమీ చేయలేరని యథేచ్ఛగా గర్భిణీల మృతికి కారణమైన యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని తక్షణమే వైద్యశాఖ అధికారులు స్పందించి ఈ వైద్య నిర్లక్ష్యానికి కారణమైన డాక్టర్ లైసెన్స్ క్యాన్సిల్ చేయాలని మరియు హాస్పిటల్ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ విద్యార్థి సమైక్య, పిడిఎస్ఓ సంఘాలుగా డిప్యూటీ డిఎంహెచ్వో వినతి పత్రం ఇవ్వడం జరిగింది

# సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి

### ప్రజల అపోహలు తొలగిస్తూ అవగాహన కల్పించాలి

### సర్వేలో గుర్తించిన కుటుంబ వివరాలను ఆన్ లైన్ లో పొందుపరచాలి

### ఖమ్మంలో జరుగుతున్న ఇంటింటి సర్వేలో పాల్గొన్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్9:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఖమ్మం జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ ఖమ్మం నగరంలోని సారధి నగర్ లో ఎన్యూమరెటర్లు, అధికారులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ జరుగుతున్న ఇంటింటి సర్వే ప్రక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను అధికారులు విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సర్వే జరిగే సమయం సంబంధిత ప్రజలకు ముందుగానే తెలిసేలా ప్రచారం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వేను సకాలంలో ప్రారంభించాలని, ప్రతి కుటుంబం దగ్గర సంపూర్ణంగా వివరాలను ఎటువంటి పొరపాట్లు లేకుండా సేకరించాలని, ప్రజల నుంచి సేకరించిన వివరాలను ఎప్పటికప్పుడు తప్పులు లేకుండా ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సర్వే పట్ల ప్రజలకు ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని, ఈ సర్వే కారణంగా ఎటువంటి ప్రభుత్వ పథకాలు కట్ కావని ప్రజలకు తెలియజేయాలని, సర్వే సంబంధిత వివరాలు సక్రమంగా నమోదు చేయాలని ప్రజలు ఈ సర్వేలో పాల్గొనడానికి ప్రోత్సహిస్తూ అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సర్వేలో ప్రతి కుటుంబం పాల్గొనాలని ఏ ఒక్క ఇంటిని వదలకుండా పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, సర్వే సమయంలో ఎటువంటి సమస్య తలెత్తిన వెంటనే పై అధికారులకు ఎన్యూమరేటర్లు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో జెడ్పి డిప్యూటీ సిఇఓ నాగలక్ష్మి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చివరి గింజ వరకు మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

### డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ 13 వేల కోట్ల రుణమాఫీ

### కూసుమంచిలో కళ్యాణ లక్ష్మి/షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్9:

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తామనిహారాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంట సాగు చేసిన రైతులు నిర్భయంగా ఉండాలని, చివరి గింజ వరకు మద్దతు ధరపై ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,హాఅదే విధంగా సన్న వడ్లకు క్వింటాల్‌హాకు అదనంగా రూ. 500 రూపాయలు చెల్లిస్తామని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల పట్ల ఎలా వ్యవహరించాయో మనందరికీ తెలుసని అన్నారు. హాప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, పేదల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. రాష్ట్రానికి ఉన్న అప్పులు తీరుస్తూ,హాఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ ప్రజాసంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణాలు ఉన్న రైతులకు 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని, మరో 13 వేల కోట్లు మాఫి చేయాల్సి ఉందని, డిసెంబర్ నెలాఖరు నాటికి పెండింగ్ రుణమాఫీ చేస్తుందని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం వచ్చిన పది నెలల వ్యవధిలో 57 వేల పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3హాపోస్టుల భర్తీకి పరీక్షలను నిర్వహించామని, డిసెంబర్ నెలలో వారికి ఉద్యోగాల అపాయింట్మెంట్ ఆర్డర్లు అందించేలా చర్యలు తీసుకుంటున్నామనిహా మంత్రి తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పనిసరిగా అమలు చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా 61 మంది కళ్యాణలక్ష్మి/ షాదీముబారక్ లబ్దిదారులకు రూ. 6107076 ల చెక్కులను పంపిణీ చేశారు. కూసుమంచి మండలం నాయకన్ గూడెం లో ఇటీవలి వరదల్లో మృతి చెందిన షేక్ యాకుబ్, సైదాబీ దంపతుల కుమారులు షేక్ యూసుఫ్, షేక్ షరీఫ్ లకు కూసుమంచి మండల కేంద్రంలో ఇండ్ల స్థల పట్టాలను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**
జన హృదయ నేత, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా రంజోల్ గ్రామంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో, జహీరాబాద్ పట్టణములోని ఆదర్శనగర్ కాలనీ గెస్ట్ హౌస్ లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్. గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ సీనియర్ నాయకులు డాక్టర్ సిద్దం. ఉజ్వల్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నర్సింహారెడ్డి, కోహీర్ మండల అధ్యక్షులు రాంలింగారెడ్డి, సిడిసి చైర్మన్ మహమ్మద్ ముబీన్, జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సోసైటి చైర్మన్ లు, మాజీ యం.పి.టిసిలు, మాజీ సర్పంచ్ లు,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ మరియు యన్. యస్.యూఐ నాయకులు పాల్గొన్నారు.

## బాధితుడికీ ఎల్ ఓ సి అందజేత



**జహీరాబాద్ నీలగిరి వార్త 09:**
కోహీర్ మండలం బిలాల్ పూర్ గ్రామానికి చెందిన అక్కం బీరప్ప తండ్రి అక్కం మానయ్య లీవర్ సమస్యతో బాడపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం (2 లక్షల)రూపాయలు ఖర్చు వస్తుందని వైద్యులు తెలుపడంతో బాధితుడికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డిని సంప్రదించగా తక్షణమే వారు స్పందించి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ల సహాకారంతో బాధితుడు కి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 2 లక్షల రూపాయల ఎల్ ఓ సి ని బాధితుడు అక్కం.బీరప్ప కుటుంబ సభ్యులకు తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమ సంఘం సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి





**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 9):**
డివిజన్ పరిధిలోని కమలానగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు అయిన మహిళా సంక్షేమ సంఘం, శనివారం సంఘం సభ్యులు ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధి కోసం, అదేవిధంగా నూతనంగా ఏర్పాటైన మహిళా సంక్షేమ సంఘం సభ్యులకు ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ సమావేశంలో మహిళా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పుల్లమ్మ, సభ్యులు రమణి రెడ్డి , ఇందిరా , విజయనిర్మల , మహాలక్ష్మి, కాలనీ ఇతర సంక్షేమ సంఘాల సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల ధర్నాకు మద్దతు తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**జహీరాబాద్ నీలగిరి వార్త 09:**
జహీరాబాద్ మున్సిపల్ కార్మికుల పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నాకు శనివారం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ధర్నా శిబిరానికి వెళ్లి వారికి సంఘీభావం ప్రకటించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, బండి మోహన్ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికుల 11 నెలల పిఎఫ్ డబ్బులు, 6 నెలల ఈఎస్ఐ డబ్బులను మున్సిపల్ అధికారులు వారి అకౌంట్లో జమ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కొన్ని రోజులుగా మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులు న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ధర్నా నిర్వహిస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారులు స్పందించకుండా దున్నపోతు మీద వర్షం పడ్డట్లు వ్యవహరిస్తున్నారు అని అన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కార్మికుల సమస్యను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారమయ్యేంతవరకు బి ఆర్ ఎస్ పార్టీ కార్మికులకు అండగా ఉంటుందని తెలియజేశారు. గతంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అప్పటి




ముఖ్యమంత్రి కేసీఆర్ కార్మికులకు జీతాలు పెంచి కంటికి రెప్పలా కాపాడుకున్నారన్నారు. ప్రజా పాలన అని చెప్పి అధికారం చేపట్టి కాంగ్రెస్ పార్టీ కనీసం కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సంయుక్త కార్యదర్శి మహిపాల్, బి ఆర్ ఎస్ విద్యార్థి విభాగం ఇన్చార్జ్ రాకేష్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ అలీ, బీ ఆర్ ఎస్ నాయకులు శివప్ప, గణేష్, అలీ, వహీద్, కనుకుంట్ల శ్రీకాంత్, వడ్డే నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్‌కు జన్మదిన శుభాకాంక్షలు

**నవాబ్ పెట్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు తలారి శేఖర్**

**ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు . టిప్పు షేక్ సుల్తాన్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్**

చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేన భీమ్ భరత్ జన్మదినాన్ని పురస్కరించుకొని నవపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్. ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు టిప్పు షేక్ సుల్తాన్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేయడము జరిగింది. వారు మాట్లాడుతూ మంచికి మారుపేరు తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఏదైనా కష్టం వచ్చిందంటే నేనున్నానంటూ అండగా నిలబడే వ్యక్తి అని వాళ్ళు పేర్కొన్నారు ఈరోజు అన్న పుట్టినరోజు సందర్భంగా అన్నతో కలిసి సన్మానించి కేక్ కట్ చేయించడం జరిగిందని




వారు పేర్కొన్నారు. భీమ్ భరత్ అన్న ఉన్నన్ని రోజులు అతని వెంటే ఉంటూ పార్టీకి కష్టపడి పని చేస్తామని వారు పేర్కొన్నారు .దీన్ని ఉద్దేశించి భీమ్ భరత్ నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో ఆనందంగా గడపాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని వారు పేర్కొన్నారు కార్యక్రమంలో గణపురం ప్రసాద్ ,చించల్పేట్ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి, భుజంగం, మహమ్మద్ అద్నాన్, కావలి వెంకటేశం, పరమేష్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్‌తో ఎంతో మంది పేదలకు మెరుగైన వైద్య సేవలు



**ఎల్బీనగర్ నీలగిరి వార్త( నవంబర్ 9):**

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎంతో మంది పేదలు మెరుగైన వైద్య సేవలు పొందగలుగుతున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. అనారోగ్యాల బారిన పడి ఇటీవల ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన పలువురు.. వారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా మధుయాష్కీ గౌడ్‌ని సంప్రదించారు. స్పందించిన ఆయన రంగారెడ్డి జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారి ద్వారా వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ను మంజూరు చేయించారు. దీంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైన నలుగురు లబ్ధిదారులకు మధుయాష్కి గౌడ్.. వనస్థలిపురం లోని పార్టీ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ పేదలకు అండగా ఉంటుంది అన్నారు. ఎంతోమంది సామాన్యులు వైద్య సేవలు పొందే విషయంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందించడం ద్వారా వారికి ఆర్థిక భారాన్ని తగ్గించగలుగుతున్నామని తెలిపారు. హయత్ నగర్ కు చెందిన గడ్డం వెంకటేశ్వర్లు (రూ.50,000 ), సాహెబ్ నగర్ చెందిన ఎం. తరుణ్ గౌడ్



( రూ. 60,000), నందనవనం కు చెందిన బుష్రా బేగం (రూ. 60,000), హస్తినాపురం కి చెందిన పుష్పమ్మ (రూ. 60,000) లకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మకుటం సదాశివుడు, చెన్నగోని రవీందర్ గౌడ్, కుట్ల నరసింహ యాదవ్, వేణుగోపాల్ యాదవ్, నాయకులు షేక్ షకీర్, ఖదీర్ , దాము మహేందర్ యాదవ్ , షరీఫ్ , డి. శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు జిల్లాలో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

శనివారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలో శివా రెడ్డి పేట్ గ్రామం నందు 133, 134 పోలింగ్ స్టేషన్ లను సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పక ఓటరుగా నమోదు చేసుకోవాలని అన్నారు ఓటరు లిస్ట్ లో మార్పులు చేర్పులు తదితర అంశాల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో బి ఎల్ ఓ అధికారులు సిద్ధంగా ఉంటారని ఆయన తెలిపారు. ఓటర్ గా నమోదుకు నేడు, రేపు బూత్ స్థాయిలో ప్రత్యేక క్యాంప్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.జనవరి 1, 2025 నాటికి 18 సం.లు నిండిన ప్రతి అర్హులైన వారు ఓటర్ గా నమోదు చేసుకోవడానికి మరో అవకాశం అని,ఓటర్ జాబితా లో తమ పేరు ఉందో ఓటర్ చెక్ చేసుకొని,ఓటర్ గా పేరు లేకుంటే ఫారం 6 ద్వారా పోలింగ్ బూత్ లో ఉన్న బి.ఎల్.ఓ దగ్గర నమోదు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ బూత్ లలో బూత్ స్థాయి అధికారులు ఉదయం 10 గంటల నుండి అందుబాటులో ఉంటారని కలెక్టర్ తెలిపారు .అన్ని పోలింగ్ బూత్ లలో ఫారం 6,7,8,8%ూ% దరఖాస్తులు బి.ఎల్.ఓ.ల దగ్గర అందు బాటు లోవుంటాయని అన్నారు. 18 సం.లు నిండిన వారు రెండు కలర్ పాస్ పోర్ట్ సైజ్ ఫోటో లు,నివాస,వయస్సు ధృవీకరణ పత్రం తీసుకొని రావాలని అన్నారు. ఆన్ లైన్ లో %ఙఙ.అజంజూ.అఅ% వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు.ఓటర్ నమోదు సమాచారం కొరకు 1950 టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి సమాచారం తెలుసు కోవచ్చని ఆయన తెలిపారు.
ఈ పోలింగ్ స్టేషన్ పరిది లో ఎంత మంది ఓటర్లు ఉన్నారు, లిస్ట్ లో ఏవైనా మార్పులు ఉన్నాయా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సుధీర్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, బి ఎల్ ఓ లు స్వరూప, అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## కొర్వల్లి పాండు కుమారుని యొక్క వివాహానికి ఆర్థిక సహాయం



**నీలగిరి వార్త జిన్నారం**
నిరుపేద కుటుంబానికి చెందిన కొర్వల్లి పాండు యొక్క ప్రథమ కుమారుని వివాహానికి తన వంతు ఆర్థిక సాయం చేయమని అడుగగా మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ 10000/- ఆర్థిక సహాయం చేసినారు. సురేందర్ గౌడ్ గారికి వారి కుటుంబ సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో: కొర్వల్లి పాండు, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు: జి.గణేష్ దోమ్మ దశరథ్, కుమ్మరి మల్లేష్, కోర్వల్లి జీతయ్య, పెరుగు భాస్కర్ యాదవ్ చేతుల మీదుగా ఆర్థిక సాయం అందజేశారు.

## రైతుల మహాధర్నాలో పాల్గొన ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్ నీలగిరి వార్త 09:**
ధాన్యం సేకరణలో నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ నియోజకవర్గం శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి అధ్వర్యంలో శనివారం కొల్చారంలో రైతుల మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు, డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 9):**
రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన హయత్ నగర్ ఠాణా పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఇంజాపూర్ స్నేహ పురి కాలనీకి చెందిన సంగిశెట్టి భాస్కర్ (47), ఐడియల్ రామన్నపేట లో ప్రైవేటు ఉద్యోగం చేయుచున్నాడు. ఈ నెల 7న, మధ్యాహ్నం 12 గంటలకు తన యూనికాన్ బైక్ పై ఉద్యోగానికి వెళ్ళినాడు. డ్యూటీ ముగిసిన అనంతరం తిరిగి తన యూనికాన్ బైక్ పై ఇంటికి వస్తుండగా మార్గ మధ్యలో రాత్రి 11.30 గంటల సమయంలో హయత్ నగర్ లోని లక్ష్మీప్రియ కాలనీ లోని జైస్వాల్ ఫర్నీచర్ దుకాణం వద్దకు చేరుకోగా ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనానం స్పెండర్ ప్లస్ ను నడుపుతున్న డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుకుంటూ వచ్చి, బాస్కర్ యూనికాన్ బైక్ ను ఢీ కొట్టడంతో బాస్కర్ బైక్ పై నుంచి రోడ్డుపై పడిపోగా తలకు బలమైన రక్తం గాయం కాగా, కాలుకు కొద్ది పాటి గాయాలు కావడంతో, చుట్టు పక్కల వారు గమనించి 108 కు సమాచారం అందజేయగా అంబులెన్స్ సహాయంతో కామినేని ఆసుపత్రి లో చేర్పించారు. కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి మృతి చెందాడని ఆయన బావమరిది గోషికే లక్ష్మీపతి హయత్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ పామేనా భీమ్ భరత్ జన్మదిన వేడుకలు

**ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు**




**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ జన్మదిన వేడుకల్లో ఆయన నివాస స్థలమందు నవాబుపేట్ మండల పరిధిలోని ఆర్కతల గ్రామం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డే రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన శాలువాతో సత్కరించి ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనసారా కోరుకుంటున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో. ఉప సర్పంచ్ సంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఏర్పాటు చేసిన వాష్ , గో కార్ డెటాయిలింగ్ స్టూడియో ప్రారంభం



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మియాపూర్ ఏసిపి నర్సింహా రావు , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు సౌజన్య , నాయకులు అన్వర్ షరీఫ్, దాత్రి నాథ్ గౌడ్, కనికి రెడ్డి, కాజా ,రామారావు, చంద్రశేఖర్, సందీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేలో యాదవులందరూ యాదవ్ అని తప్పకుండా రాయాలని పిలుపు

### బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తేదీ 6 నవంబర్ 2024 నుండి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం (సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రతి ఒక్కరూ తమ తమ కులాలు తప్పనిసరిగా నమోదు చేయించాలి కులమే మన బలం ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ తమ కులాలని నమోదు చేయించాలి కులాల ఆధారంగా రిజర్వేషన్ కల్పన రాజకీయంగా ఉద్యోగంగా విద్యాపరంగా ప్రమోషన్ల పరంగా అందరికీ మేలు జరుగుతాది కాబట్టి తప్పనిసరి నమోదు చేయడానికి కోరుతున్నాను తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి యాదవ్ ఫారం 7వ (కులం) కాలంలో యాదవ్ అని తప్పకుండా రాయాలి. గతంలో జరిగిన సమగ్ర సర్వేలో యాదవ్ బదులుగా గొల్ల అని కొందరు రాయించడం మూలంగా రాష్ట్రంలో మన యాదవ జనాభా తక్కువ అని తేలింది కావున యాదవ కుల బాంధవులందరూ తప్పనిసరిగా కులం కాలంలో యాదవ్ అని మాత్రమే రాయండని సూచించారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు అందరూ సహకరించాలి

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

తెంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కుటుంబ సర్వేకు వికారాబాద్ మున్సిపల్ ప్రజలందరూ సహకరించాలని, ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఈ సర్వే ఎంతగానో ఉపయోగపడుతుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు వికారాబాద్ మున్సిపల్ పరిధిలో సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని చైర్ పర్సన్ తెలిపారు. ఈరోజు 28వ వార్డు గాంధీ కాలనీలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో చైర్ పర్సన్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ లబ్ధిఅన్నికులాలకుసమన్యాయంచేకురుతుందని అన్నారు. దేశంలోనే మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రంలోనే ఈ సర్వే ప్రారంభించడం జరిగింది. ఈ సర్వే ద్వారా రాష్ట్ర ప్రజల స్థితిగతులు తెలుసుకొని వారికి ఏమి కావాలో అనేది ప్రభుత్వం తెలుసుకొని.. భవిష్యత్తు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. అందువల్ల సర్వేలో ఎన్యుమరేటర్లు అడిగే 75 ప్రశ్నలకు సరైన సమాధానం ఇవ్వాలని ప్రజలను కోరారు. ఎన్యుమరేటర్లు సర్వే కోసం మీ ఇంటికి వచ్చే సమయానికి మీ కుటుంబంలో ఉన్న వారి అందరి ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, స్థిర చర ఆస్తుల వివరాలు, బ్యాంకు లోన్ తదితర సమాచారాన్ని అందుబాటులో ఉంచుకొని ఓపికగా సమాధానాలు ఇస్తూ వారికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, స్థానిక కౌన్సిలర్ మోముల స్వాతి రాజ్ కుమార్, ఎమ్మార్వో లక్ష్మీనారాయణ, కమిషనర్ జాకిర్ అహ్మద్, నాయకులు మోముల రాజ్ కుమార్, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.



## మలేషియాలో మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొన్న రవీందర్ యాదవ్



### పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డితో పాటు రవీందర్ యాదవ్ హాజరు

### మలేషియాలోని తెలంగాణ వాళ్లంతా ఐక్యంగా ఉండటంపై హర్షం

### దశాబ్ది వేడుకలకి రావడం పై సంతోషం వ్యక్తం

### కేసీఆర్ మద్దతుతో ఏర్పడిన మైటాకు ఎప్పుడు అండగా ఉంటాం -రవీందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మలేషియా దేశ రాజధాని కౌలాలంపూర్ లో శనివారం జరిగిన మైటా దశాబ్ది వేడుకల్లో భారత రాష్ట్ర సమితి సీనియర్ నేత రవీందర్ యాదవ్ పాల్గొన్నారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో పాటు రవీందర్ యాదవ్ హాజరయ్యారు. అత్యంత ఘనంగా నిర్వహించిన మైటా దశాబ్ది వేడుకల్లో పాల్గొనడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. మలేషియాలోని తెలంగాణ వాళ్లంతా ఒకటిగా ఉంటూ ముందుకు సాగడం ఆనందంగా ఉందన్నారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ మార్గదర్శకంలో మైటా ఏర్పాటు కావడం గొప్ప పరిణామం అన్నారు. పదేళ్లపాటు మైటాను ముందుకు తీసుకెళ్లిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. దేశాన్ని దాటి మలేషియా వచ్చిన ప్రతి తెలంగాణ బిడ్డకు మైటా సేవలు అందుతుండటం గొప్ప పరిణామం అన్నారు. గత ప్రభుత్వం లాగే మైటాకు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అండగా నిలవాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధిలో మలేషియాలోని తెలంగాణ వాళ్లు కూడా భాగస్వామ్యులు కావాలి అన్నారు. మలేషియాలో నివసిస్తున్న తెలంగాణ వాళ్లు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. మైటా దశబ్ది వేడుకలకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్, పలువురు నేతలతో కలిసి పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. మలేషియా లాంటి అభివృద్ధిని హైదరాబాదులోనూ మున్సిపల్ శాఖ మంత్రిగా, ఐటీ శాఖ మంత్రిగా కేటీఆర్ చేసి చూపించారన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ హైదరాబాద్ ఇమేజ్ ను పెంచారన్నారు. పెద్ద ఎత్తున ఐటీ కంపెనీలను తీసుకురాగలిగారని గుర్తు చేశారు. హైదరాబాద్ ఐటి రంగంలో బెంగళూరు లాంటి నగరాలను తలదన్ని నిలవగలిగిందని కొనియాడారు. మలేషియాలోని తెలంగాణ వాదులకు బీఆర్ఎస్ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. మైటా మరింత ముందుకు సాగాలని రవీందర్ యాదవ్ ఆకాంక్షించారు.

## ప్రతి బూత్ నుండి ఇద్దరు క్రియాశీలక సభ్యులుగా నమోదు చేయాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

లింగంపల్లి డివిజన్ , మసీద్ బండ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి గారి అధ్యక్షతన నిర్వహించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యశాల సమావేశంలో ఇంచార్జి సుభాష్ చందర్ జి,కన్వీనర్ రాఘవేంద్రరావు ,రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నరేష్, ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్ గౌడ్ , కో కన్వీనర్ మనిభూషన్, ఇంఛార్జి మహిపాల్ రెడ్డి ఇతర సహచర నాయకులతో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్వామ్యభద్ధంగా పార్టీ అంతర్గత వ్యాహరాలను నడిపించు డానికి బూత్ స్థాయి నుండి జాతీయస్థాయి వరకు బీజేపీ ఎన్నికల కార్యక్రమం నిర్వహిస్తున్న విషయము మీకు విధితమే. దానిలో భాగంగానే ఈరోజు జిల్లా సంఘటన పర్వ్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు, సంస్థాగతంగా పార్టీ నీ మరింత పటిష్టంగా తయారు చేయాలని దాని కోసం పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు బూత్ స్థాయి నుండి ఇద్దరు



క్రియాశీలక సభ్యులుగా నమోదు చేయించాలని కోరారు, రాష్ట్ర నాయకత్వం జిల్లాలన్నిటికీ ఎన్నికలు రిటర్నింగ్ అధికారులను, సహా రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందనీ వారితో పాటుగా డివిజన్ లలో కూడా నియమించుకుని పార్టీ నీ మరింత బలోపేతం చేయడానికి కృషి చేద్దామన్నారు, ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యకులు ,ప్రధాన కార్యదర్శులు, జిల్లా అన్ని మోర్చా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కాంటెస్టెడ్ కార్పొరేటర్లు, కార్పొరేటర్ , రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## పుట్టినరోజున రగ్గుల పంపిణీ



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాస్టర్ రిత్విక్ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా అవని స్వచ్చంద సంస్థ వ్యవస్థాపకరాలు శిరీష సత్తూర్ ఆధ్వర్యంలో స్థానిక 124 డివిజన్ ఆల్విన్ కాలనీ మహంకాళి నగర్ లో గల కొంతమంది పేద విద్యార్థుల మధ్య కేక్ కట్ చేసి చాక్లెట్లు రగ్గుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా శిరీష సత్తూర్ మాట్లాడుతూ మన పిల్లలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు నేర్పించడం వల్ల భావితరాలకు వారు ఆదర్శంగా నిలుస్తారని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమం చేయడానికి ముందుకొచ్చిన మాస్టర్ రిత్విక్ కృష్ణ తల్లిదండ్రులైన ప్రసూన, వికాస్ ను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో స్వరూప, ప్రసూన, గాయత్రి , సన్విత్ తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ ఎగుమతి దిగుమతి పెంచాలి

### టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.




నీలగిరి వార్త, హుజూర్ నగర్

కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం,రాష్ట్రం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర వేతన చట్టం చేయటంలో పూర్తిగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ,మండలం వేపలసింగారం గ్రామంలో రామాలయం గుడి వద్ద గ్రామీణ హమాలీల కమిటీ సమావేశంలో పాల్గొన్న శీతల రోషపతి మాట్లాడుతూ గ్రామీణ హమాలీ ఎగుమతి, దిగుమతి కాటా రేట్లు, అలవెన్స్ లు పెంచాలని,ఈనాడు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా మండలం లోని ధాన్యం కమీషన్ వ్యాపారస్తులు,రైతులు ఆలోచించి పెంచాలని రోషపతి కోరారు. అర్హులైన గ్రామీణ హమాలీలకి డబల్ బెడ్ రూమ్ సౌకర్యం కల్పించాలని,గ్రామీణ హమాలీలకి వృద్ధాప్యం పింఛన్ నెలకు 5,000 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలీల మేస్త్రి కొండలు,మల్లయ్య,బ్రహ్మం,రవి, పురుషోత్తం,మేస్త్రీలతో పాటు కార్మికుల పాల్గొన్నారు.

## సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ సర్వే ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్









కాన్ఫరెన్స్ పాల్గొన్న అధికారులు నాయకులు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియ పై క్యాంపు కార్యాలయం నుండి సీఎస్ శాంతి కుమారి, ప్రధాన కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానీయాలతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ఉప ముఖ్య మంత్రి. కలెక్టర్లు ఎన్యూమరేటర్లలతో కలిసి నిరంతర పర్యవేక్షణ చేయాలని ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలను ఆహ్వానించాలి. వీడియో కాన్ఫెరెన్స్ కు ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. హౌస్ లిస్టింగ్ పూర్తిచేసుకుని నేటి నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో కలెక్టర్లు ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నమోదులు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. శనివారం నుండి ప్రారంభమైన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర సర్వే సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ శనివారం నుంచి ఇంటింటి సర్వే ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలకు అనేక సందేహాలు వస్తుంటాయని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహాలున్నా ఎన్యూమరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలని పేర్కొన్నారు. సర్వేపై ప్రజలతో మమేకం అయితే సందేహాలు ఏమిటో తెలుస్తాయని,తక్షణమే నివృత్తి చేయడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లు కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే చాలా మంచి కార్యక్రమమని ప్రజల సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి కృషి చేయడానికి దోహదపడు తుందని తెలిపారు. హౌస్ లిస్టింగ్ సర్వే దిగ్విజయంగా నిర్వహించారని, అదే ఉత్సాహంతో సర్వే ఆసాంతం పూర్తి అయ్యే వరకు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు.

సర్వే ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందుకు తీసుకెళుతున్నారని భాగస్వామ్యం అయిన కలెక్టర్లను, ఎన్యూమరేటర్లు ను, ప్రణాళికా శాఖ అధికారులను డిప్యూటీ సీఎం అభినందించారు.

ఎన్యూమరేటర్లకు సర్వే పై. శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని, హౌస్ లిస్ట్ కూడా విజయవంతంగా పూర్తి చేశారని అభినందించారు. ఇదే రీతిలో కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. మనదేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో సర్వే విజయవంతం చేయాలని అన్నారు. దేశంలో ప్రగతిశీల భావాలను, కార్యక్రమాలను వ్యాప్తి చేయడానికి ఈ సర్వే ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఇతర ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని, వచ్చిన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలోని చిట్ట చివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్ళలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియ ను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా ఇతర ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సిపిఓ, డిపిఓ, మున్సిపల్ కమిషనర్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వే కొరకు ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావు లేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో నమోదులు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్ వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్ల కు తావు లేకుండా నిర్వహించాలని అన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే కు ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణంలో విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఎలాంటి అపోహలు లేకుండా ప్రజలు ఖచ్చిత సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వేపై ప్రజలు ఎలాంటి దుష్ప్రచారాలు నమ్మొద్దని పేర్కొన్నారు. ఏలాంటి సందేహాలు ఉన్న ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని తెలిపారు. సర్వే కు నియమించిన ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు, అంగన్ వాడి, కార్యదర్శులు, డిఆర్డీఓ సిబ్బంది మాత్రమే ఇంటింటికి వస్తారని, సర్వేపై ప్రజలకు తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు లింగ నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్,డిపిఓ జయసుధ , సి పి ఓ అశోక్ మున్సిపల్ కమిషనర్ లు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడద తీవ్రత

**17వ వార్డులో వీధి కుక్కలను పట్టించిన కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్**




నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

గత కొంతకాలంగా 17వ వార్డు నందు వీధి కుక్కల బెడద తీవ్రతరం కావడంతో ప్రజలనుంచి వచ్చిన విజ్ఞప్తులను అనుసరించి శనివారం రోజున వార్డు కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ సంబంధిత మున్సిపాలిటీ డిపార్ట్మెంట్ లతో మాట్లాడారు. కౌన్సిలర్ విజ్ఞప్తి మేరకు ఏజెన్సీ (కుక్కలు పట్టుకుని తీసుకువెళ్లే) వారిద్వారా చింతలచెరువు పాఠశాల మరియు అంబేద్కర్ నగర్ వివిధ చౌరస్తాలో గల 30 పైగా వీధి కుక్కలను మున్సిపల్ సిబ్బంది సహాయంతో ఏజెన్సీ వారు పట్టుకు వెళ్ళారు. వార్డులో సమస్యల పై తక్షణమే స్పందించి వీధి కుక్కల బెడద నుండి వార్డు ప్రజలను కాపాడిన కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ కు వార్డు ప్రజలు ధన్యవాదములు తెలిపారు.

## నేడు నేలమర్రి గ్రామంలో జరిగే మద్యపాననిషేధ,శాశ్వత బెల్ట్ షాపుల నిర్మూలన"

**కార్యక్రమానికి ఎస్సై బి ప్రవీణ్ కుమారు,ని ఆహ్వానించిన మద్యపాన నిషేధ కమిటీసభ్యులు**



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 9

మునగాల: మండల పరిధిలోని నేలమరి గ్రామంలో మద్యపాన నిషేధం శాశ్వత బెల్ట్ షాపుల నిర్మూలన కార్యక్రమానికి రావాలని మునగాల మండల ఎస్సై బి ప్రవీణ్ కుమార్ ని మద్యపాన నిషేధ కమిటీ వారిని ఆహ్వానించింది, గ్రామాలలో బెల్ట్ షాపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, ప్రజల ఆరోగ్యాలు దెబ్బతిని, మద్యానికి బానిస అవుతున్నారని, అన్నిటిని దృష్టిలో ఉంచుకొని మా గ్రామంలో గ్రామ ప్రజలందరూ కలిసి సమావేశం నిర్వహించి, అందరి అభిప్రాయాలను సేకరించాము, అందరి సూచనల మేరకు నేలమరి గ్రామంలో మద్యపాన నిషేధం, మరియు శాశ్వత బెల్ట్ షాపుల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టామని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో నేలమర్రి గ్రామ మద్యపాననిషేధ కమిటీసభ్యులు నబీ సాహెబ్, సుందరయ్య, సురేందర్, రాంబాబు, రమేష్, హరీష్, ఉదయ్, శ్రీకాంత్, మధు,జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాసామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ మరియు కుల సర్వే

**మునగాల మండల కేంద్రంలోప్రారంభమైన సర్వే, సర్వేను పరిశీలిస్తున్న మండల ప్రత్యేక అధికారి శిరీష**




మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 9

మునగాల:సమగ్ర ఇంటి ఇంటి కుటుంబ సర్వే మునగాల మండలంలో ప్రారంభమైనది నేటి నుండి 22 గ్రామపంచాయతీలలో 2011 సెన్సస్ ప్రకారంగా ఉన్న 86 %జుదీ% లలో 12 858 ఇండ్లకు కుటుంబాల వివరాలు తీసుకోగా ప్రస్తుతానికి సుమారు 15472 కుటుంబాలు గణాంకంలోకి వచ్చినవి వాటిని ప్రస్తుతానికి 110 ఎనిమలరేటర్స్ 11 మంది సూపర్వైజర్లు కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నియామకమై నేటి నుండి ఇంటింటి సర్వే కి సంబంధిత ఉద్యోగస్తులు మీ ఇంటి వద్దనే మీ కుటుంబము కుటుంబ సభ్యుల వివరాలు సేకరించనున్నారు ఉన్నారు కావున మండల ప్రజలు అధికారులు అనధికారులు రాజకీయ నాయకులు అందరూ సహకరించవలసిందిగా మరియు క్వాలిటీ సమాచారాన్ని సేకరించవలసినదిగా అట్టి సమాచారాన్ని గుప్తంగా మాత్రమే ఉంచాలని మండలప్రత్యేకఅధికారి శ్రీమతి డి శిరీష ఉపముఖ్య కార్య నిర్వాణాధికారి జిల్లాప్రజాపరిషత్ సూర్యాపేట తెలియజేసినారు,మరియు ఈకార్యక్రమంలో తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కుంటల రమేష్ దీన్ దయాల్, మండల పంచాయతీ అధికారి ధారా శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, సిహెచ్ భవాని మాచర్ల రమ్య తేజ, బానోతు నాగు, ఏ.ఈ.ఓ. పంచాయతీరాజ్ ఏ.ఈ. వసంత, గుగులోతు విజయ్ కుమార్, పర్యవేక్షకులు, స్వప్న సీనియర్ అసిస్టెంట్ యాసిన్ సీనియర్ అసిస్టెంట్ శైలజ, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఇట్టి సర్వేకు సూపర్వైజర్లుగా నియామకమై పర్యవేక్షించనున్నారు మరియు మాధవరం గ్రామపంచాయతీలో సర్వే కార్యక్రమంలో డిప్యూటీ సి ఓ తహసిల్దారు ఎంపీడీవో పర్యవేక్షకులు పంచాయతీ కార్యదర్శి అక్షిత, పాల్గొని ప్రారంభించిన అయినది ఇటు సర్వే అన్ని గ్రామపంచాయతీలలో నిర్వహించబడును మునగాల మండల ప్రజలు సహకరించవలసిందిగా కోరడమైనది.

## దేవరకొండ డివిజన్ పరిధిలో సామాజిక ఆర్థిక సర్వే ఎస్ ఈ ఎస్ పురోగతి

**డివిజన్లో ని మండలాలలో పర్యటించిన ఆర్డీవో రమణారెడ్డి**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ డివిజన్లోని అన్ని మండలాల్లో సామాజిక ఆర్థిక సర్వే ఎస్ ఈ ఎస్ పురోగతిని దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి శనివారం దేవరకొండ నియోజకవర్గం డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి నేరేడుగొమ్ము, చింతపల్లి, చందంపేట ,డిండి, దేవరకొండ ,పీఏ పల్లి ,గుర్రం పూడు,మండలాలలో సామాజిక ఆర్థిక సర్వే (ఎస్ఈఎస్) సర్వేను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలాలలో గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి పూర్తి వివరాలను అడిగి తెలుసుకుని నమోదు చేయాలని తెలిపారు. ప్రతి ఇంటిలో కుటుంబ యజమాని సభ్యుల వివరాలు స్పష్టంగా తెలియపరుస్తూ నమోదు చేసుకోవాలనే కోరారు. ప్రజలు సైతం అధికారులకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భనలో, సర్వే పనితీరును పరిశీలిస్తూ, అధికారులు సిబ్బందితో పాటు ఇతర సర్వే సహాయకులతో సమావేశమై సర్వే పురోగతికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. సర్వే ప్రాముఖ్యతను అందరికీ వివరించి, గడువులోపు సర్వే పూర్తి కావడం అత్యవసరమని అధికారులను ఆదేశించారు. అలాగే, సర్వే చేయువారు (ఎన్యూమరేటర్లు) ఫారమ్‌లు తప్పుల లేకుండా సరిగ్గా పూరించాలనే సూచనలు ఇచ్చారు.

## శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం దీపోత్సవం



**భారీగా హాజరవుతున్న భక్తులు**

**దేవాలయంలో దైదిప్యమానంగా కార్తీక దీపోత్సవం**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శనివారం కార్తీకదీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు అనంతరం సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం వద్ద ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన వస్తుందని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు మాసమంతా ఆకాశ దీపతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ ,మాకం చంద్రమౌళి, ముసిని అంజన్, వనం యాదయ్య పుష్పలత,మసన గిరి, రావిరాల రాజరత్నం అరుణ, పగిడిమర్రి సాయి చంద్ర , పున్న వెంకటేష్ నేత, ఆలయ అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## లిఫ్ట్ లో పాత సిబ్బందిని క్రమబద్ధీకరించాలి




**సిపిఎం పార్టీ జిల్లాకార్యదర్శివర్గసభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు.**

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:నవంబర్ 9

మునగాల: మండలం కొక్కిరేణి గ్రామంలోక సిపిఎం పార్టీ గ్రామ శాఖ సమావేశం సీనియర్ నాయకులు ములకలపల్లి సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ యొక్క సమావేశానికి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కొక్కిరేణి లిఫ్ట్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం నాగార్జునసాగర్ ఎడమ కాలువపై ఉన్న లిఫ్టుఇరిగేషన్ ఎత్తిపోతల పథకాలలో నూతనంగా లస్కర్లు, హెల్పర్లు నియామకానికి చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని కానీ ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనంతో ఇప్పటివరకు లిఫ్ట్ ఎత్తిపోతల పథకాల్లో విధులు నిర్వహిస్తున్న వారిని ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయటం సరి అయిందని అన్నారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఏర్పడిన నాటి నుండి ఎత్తిపోతల పథకాన్ని నమ్ముకొని స్థానికంగా ఉన్న కొంతమంది రైతులు, లిఫ్ట్ కమిటీ సభ్యులు లిఫ్ట్ మోటర్లు నడపడం కోసం ఒక్కొక్క లిఫ్టు ఎత్తిపోతల పథకం వద్ద సిబ్బందిని నియమించుకొని ఎత్తిపోతల కార్యక్రమం నిర్వహించడం జరిగేది అని అన్నారు. ఇప్పటివరకు లిఫ్ట్ ఎత్తిపోతల పథకం వద్ద విధులు నిర్వహించిన వారందరినీ వివరాలను సమగ్రంగా విచారణ నిర్వహించి వారిని తిరిగి ప్రభుత్వం లస్కర్లుగా, హెల్పర్లుగా ఉద్యోగులుగా నియమించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కొత్త వారిని తీసుకొచ్చినట్లైతే లిఫ్ట్ ఎత్తిపోతల పథకం పూర్తి నీటి సామర్థ్యం, పంట కాలువల వివరాలు రైతులసాగుల భూములు వివరాలు లిఫ్ట్ ఎత్తిపోతల పథకం నిర్వహణ లోపం కూడా చోటు చేసుకునే అవకాశం ఉందని అన్నారు.ఇప్పటికే పని చేసిన సిబ్బంది నైపుణ్యం,అనుభవం ఎత్తిపోతల పథకం నిర్వాహకులు ఎంతగానో ఉపకరిస్తుందని వారన్నారు.కావున పాతవారిని ప్రభుత్వం క్రమబద్ధీకరించాలని కొత్తవారిని ఎంపిక ఆలోచన విరమించుకోవాలని.ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో శాఖ కార్యదర్శి నందిగామ సైదులు, మండల కమిటీ సభ్యులు రేఖ లింగయ్య,రావులపెంట బ్రహ్మం, ములకలపల్లి నాగరాజు,మామిడి గురుమూర్తి,రావులపెంట శేషగిరి, సైదులు,రావులపెంటవెంకన్న , నిడికొండ శంబయ్య, ఇంటూరి హుస్సేన్,కామల్ల ప్రసాద్, నారాయణ,తదితరులు పాల్గొన్నారు..

## గొర్రెల పైకి దూసుకెళ్లిన లారీ 15 గొర్రెలు మృతి

**పడమటిపల్లిలో 15 గొర్రెలు మృతి**

**అజాగ్రత్తగా నడిపిన డ్రైవర్ తిరుగు ప్రయాణమైన గొర్రెలపై దూసుకెళ్లిన లారీ**

**నష్టపోయాం అంటున్న గొర్రెల యజమాని కుమ్మరి వెంకటమ్మ**

**ఆదుకోవాలని ప్రభుత్వానికి వేడుకోలు**

**కేసు నమోదు చేసిన దేవరకొండ సీఐ నరసింహులు**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలంలోని పటమటపల్లి గ్రామంలో శనివారం సాయంకాలం గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటమ్మ తమ గొర్రెల గుంపును మేపుకొని ఇంటికి వస్తున్న సమయంలో కల్వకుర్తి వైపు నుండి దేవరకొండ వైపు వస్తున్న లారీ సాయంత్రం ఒక్కసారిగా గొర్రె మీదికి దూసుకొచ్చి గుద్దడంతో 15 గొర్రెలను అక్కడికక్కడే మృతి చెందాయని కుమ్మరి వెంకటమ్మ ఫిర్యాదు చేసిందని దేవరకొండ సిఐ నరసింహులు తెలిపారు. ఒకేసారి 15 గొర్రెలు మృతి చెందడంతో గొర్రెల యజమాని వెంకటమ్మ బోరున విలపిస్తూ నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## కొనసాగుతున్న సామాజిక ఆర్థిక సర్వే

**20 వార్డులలో ప్రారంభమైన సర్వే**

**వార్డులను సందర్శించి సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్**



దేవరకొండ నీలగిరి వార్త

సామాజిక ఆర్థిక సర్వే ఎస్ ఇ ఎస్ పురోగతిని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకొని సమగ్రంగా పూర్తి వివరాలను సేకరించాలని దేవరకొండ మున్సిపల్ పట్టణంలోని వై. సుదర్శన్ తెలిపారు .శనివారం దేవరకొండ పట్టణంలోని 20 వార్డులలో ఆయన సర్వే చేస్తున్న సిబ్బందిని వివరాలు అడిగి సూపర్వైజర్లతో సమీక్షలు నిర్వహించారు. సమయపాలన పాటిస్తూ ప్రతి ఇంటికి వెళ్లి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆయన సర్వే సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాకేష్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## అజ్మాపురం గ్రంథాలయానికి 20వేల రూపాయలు ఆర్థిక సహాయం

**తన తండ్రి గారి జ్ఞాపకార్థం గ్రంథాలయ అభివృద్ధికి సహకారం**

**సొంత నిధులను లయన్స్ క్లబ్ ద్వారా అందజేత**

**సొంత గ్రామానికి కొంతైనా సహకారం అందించాలన్నదే ఆయన లక్ష్యం**

**లయన్స్ క్లబ్ ద్వారా సామాజిక విద్యా వైద్య కార్యక్రమాలు**

**ఇప్పటికే తన సొంత గ్రామంలో ఉచిత ఉచిత మెగా వైద్య శిబిరం**

**దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ**



దేవరకొండ నీలగిరి వార్త

పుట్టిన ఊరును.. కన్న తల్లిదండ్రులను ఎన్నటికీ మర్చిపోవద్దని సంకల్పంతో తాను పుట్టిన ఊరు గ్రంథాలయ అభివృద్ధి కోసం 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం దేవరకొండ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల అందించారు. పీఏ పల్లి మండలంలోని అజ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి తన చేతన అందించాలనే సంకల్పంతో లయన్స్ క్లబ్ దేవరకొండ ద్వారా హార్దిక సహాయం అందించి మాట్లాడుతూ గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని గ్రామీణ ప్రాంతాలలో గ్రంథాలయాలను ఏర్పాటు చేసుకోవడం శుభసూచకమని దేవరకొండ లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ అన్నారు. తన తండ్రి కీర్తిశేషులు ముత్యాలు జ్ఞాపకార్థం పి ఏపల్లి మండలంలోని అజ్మపురం గ్రామ గ్రంథాలయానికి శనివారం 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరిగిన చొక్కా నైనా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకాన్ని కొనుక్కో అని సూక్తి గ్రంథాలయానికి సహాయానికి స్ఫూర్తినిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ గాజుల రాజేష్, వనం శ్రీనివాస్,తిప్పర్తి రుక్మా రెడ్డి, అవునూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అదిరాల నగేష్ , ఇరగ దిండ్ల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.







నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 9 :

ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని లింగంపేట్ మండలంలోని మైనారిటీ రెసిడెన్స్ స్కూల్ అండ్ కాలేజ్‌లో ఉర్దూ భాష దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ గారు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఉర్దూ దినోత్సవాన్ని నవంబర్ 9న ప్రసిద్ధ ఉర్దూ కవి డాక్టర్. అల్లామా ముహమ్మద్ ఇక్బాల్ జయంతి సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. "భారత ఉపఖండంలో మాట్లాడే అతి ముఖ్యమైన భాషల్లో ఇది ఒకటి. ఉర్దూ భాష ఒక గొప్పతనం మరియు డాక్టర్. అల్లామా ముహమ్మద్ ఇక్బాల్ జీవితం మరియు ఆయన రాసిన పుస్తకాలు ఆయన రాసిన కవిత్వాలు దేశభక్తి గీతాల గురించి గురించి వివరించడం జరిగింది మరియు విద్యార్థులు అన్ని రంగాల్లో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింగంపేట్ ముస్లిం అధ్యక్షులు ఫరూఖ్ గారు పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటరమణ గారు రెసిడెన్స్ పాఠశాల టీచింగ్ స్టాఫ్ అండ్ నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు ఉన్నారు.

## మాది రైతు ప్రభుత్వం: షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తమది రైతు ప్రభుత్వమని సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. శనివారం భిక్కనూర్ మండల కేంద్రంలోని సొసైటీలకు తాటిపత్రి, ప్యాడి క్లియర్, తేమ శాతం మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తుందన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వడ్లను తరలించడానికి లారీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

## ఈ రోజు ప్రభుత్వ సలహాదారు గౌరవనీయులు మహమ్మద్ ఆలీ షబ్బీర్ అలీకి ఘనంగా సన్మానం చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొవ్వూరి జగన్



నీలగిరి వార్త నిజాంబాద్:

ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రివర్యులు షబ్బీర్ అలీ నిజామాబాద్ విచ్చేసిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొవ్వూరి జగన్ .నూడ ఛైర్మెన్ కేశవెను గ,సీనియర్ నాయకులు నరాల రత్నాకర్ గారు తదితరులు విచ్చేసారు.

## ఘనంగా బగలాముఖి మాత అష్టమి పూజ మహోత్సవం



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి పట్టణంలో కొలువై ఉన్న శుద్ధ భగలాముఖి పీఠంలో ఈరోజు అష్టమి పూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఉదయాన్నే అమ్మవారికి వివిధ రకాల పండ్ల రసాలతో అమ్మవారికి అభిషేకం చేయడం జరిగింది. తర్వాత అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా సుదర ప్రాంతాల నుంచి భక్తులు హాజరు కావడం జరిగింది.

# బాధలు మావి... వసూళ్లు వాళ్ళవి

**చందా పేరుతో పదిలక్షల వసూళ్లు**

**డబ్బులు అడిగినందుకు గెంటివేత**

**పోలీసులను ఆశ్రయించిన దక్కని ఫలితం**

**విలేకరుల సమావేశంలో గోడు వెల్లబోసుకున్న బాధితులు**




ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 9 :

కరెంటు షాక్ తో 70% కాలిపోయిన శరీరంతో ఉన్న కొడుకును కాపాడుకునేందుకు కన్నీరు మున్నీరవుతూ తల్లిదండ్రులు హుటా హుటిన ఖమ్మం, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం, కొడుకు ప్రాణాలు కాపాడుకోవడం కోసం హైదరాబాదు వెళ్లి రెండు మూడు నెలలుగా ఉన్నదంతా ఖర్చు పెట్టుకుంటూ కొడుకు ప్రాణాలు దక్కించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం ఒకటైతే.. చందాల పేరుతో వాళ్ళ కొడుకు ఫోటో పెట్టి కొందరు పది లక్షల వరకు వసూళ్ళు చేసుకున్న వైనం మరొకటి. ఆ విషయం తెలిసి అడిగినందుకు.. దిక్కున కాడ చెప్పుకో పో అని కిరాయికి ఉన్న ఇంటిలో నుండి గెంటి వేశారని పెంతల శోభ ఆవేదన వ్యక్తం చేసింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో బాధితులు మాట్లాడారు. ఖమ్మం రూరల్ మండలం, శ్రీ సాయి గణేష్ నగర్, రోడ్ నెంబర్ 14లో శోభ తన భర్త మధు ఇద్దరు పిల్లలతో కలసి పోట్ల శ్రీనివాసరావు ఇంట్లో ఏడు వేలు అద్దె చెల్లిస్తూ గత రెండు సంవత్సరాలుగా నివాసం ఉంటూ చిన్నపాటి కిరాణం నడుకుంటున్నారు. ఈ క్రమంలో జూలై 4న డాబాపై ఆడుకుంటున్న తమ కుమారుడు భరత్ (9) కు ఇంటి పైన ఉన్న 33/11 కెవి విద్యుత్ తీగలు తగలడంతో 70% శరీరం కాలిపోయింది. విగత జీవిగా పడిఉన్న తమ కుమారున్ని చూసి హుటాహుటిన ఖమ్మం ఆస్పత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తీసుకువెళ్లి సుమారు పది లక్షల రూపాయలు ఖర్చు పెట్టినప్పటికీ ప్రాణం దక్కింది కానీ సగం కాలిపోయిన ఎడమ కాలు తీసేసారని, కుడికాలుకు కూడా శస్త్ర చికిత్స చేస్తే నడవలేని స్థితిలో ఉన్న కొడుకును అంటిపెట్టుకొని ఉంటూ సొంత ఊరు సత్యనారాయణపురం నుండి డబ్బులు కూడపెట్టుకుంటూ వైద్యం కోసం మా బాధలు మేము పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేసింది. కరెంట్ షాక్ విషయమై శ్రీ సాయిగణేష్ నగర్ లో కిరాయి కుంటున్న ఇంటి యజమాని పోట్ల శ్రీనివాసరావు, నరేందర్ రెడ్డి, రమేష్, ప్రసాద్ లు మా బాబు ఫోటో పెట్టి కరెంట్ షాక్ తగిలిన బాబుకు దాతలు సహాయం చేయాలని గ్రూపుల్లో పోస్టు పెట్టి సుమారు పది లక్షల వరకు వసూళ్లు చేశారని ఆరోపించింది. దాతలు ఇచ్చిన డబ్బులు అడిగినందుకు ఒక లక్ష, 22వేలు ఇచ్చి మిగతావి ఇవ్వకుండా పోలీస్ కేసు ఎందుకు పెట్టావని..? మిగతా డబ్బులు ఇవ్వము ఏం చేసుకుంటావో చేసుకో.. పో అని బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపించింది. అంతేకాకుండా ప్రతి నెల కిరాయి కట్టుకుంటూ ఉన్న ఇంటిలో నుండి సమాచారం ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా సామాన్లు అన్ని బయటపడేసి ఇబ్బందులకు గురి చేస్తూ భయపెడుతున్నారని ఇట్టి విషయమై పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన కాలయాపనం చేస్తూ తిప్పుకుంటున్నారని వాపోయింది. జిల్లా అధికారులు స్పందించి, విచారణ చేసి బాబు ఫోటోతో దాతలు నుండి నలుగురు వసూళ్లు చేసిన పది లక్షల సొమ్మును ఇప్పించి కొడుకు సంపూర్ణ ఆరోగ్యానికి సహకరించి న్యాయం చేయాలని, బంగారం, నగదు, ఖరీదైన వస్తువులతో కూడిన సామాన్లు ఇంట్లో నుండి బయట పడేసిన ఇంటి యజమానిపై చర్యలు తీసుకోవాలని వేడుకొంది. ఈ విలేకరుల సమావేశంలో భర్త మధు, కొడుకు భరత్ లు ఉన్నారు.

# పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్స్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ, వివిధ కళాశాల యాజమాన్యం విద్యార్థులు

- పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్స్ గా కళాశాల విద్యార్థిని విద్యార్థుల ఎంపిక
- పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్ కార్యక్రమాన్ని కామారెడ్డి పట్టణంలోని సత్య కన్వెన్షన్ హాల్లో నిర్వహించడం జరిగింది
- ఆరు విభాగాల్లో పబ్లిక్ సేఫ్టీ క్లబ్బుల ఏర్పాటు - వాటి పనితీరు గురించి పూర్తిగా వివరించడం జరిగింది
- ముఖ్య అతిథిగా కలెక్టర్, గౌరవ అతిథిగా జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.









కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కళాశాల స్థాయి, విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులు మరియు అధ్యాపకులకు శనివారం రోజున పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్స్ కార్యక్రమాలపై అవగాహన కల్పించాలి అని ముఖ్య ఉద్దేశ్యంతో పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలో గల సత్య కన్వెన్షన్ హాల్లో పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం విచ్చేసిన గౌరవ అతిథి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ– ఈ కార్యక్రమంలో విద్యార్థులను యువకులను సేఫ్టీ అంబాసిడర్ గా ఎంచుకోవడానికి ముఖ్య కారణం ఈ వయసులో సమాజానికి ఏదైనా మంచి పని చేయాలని బలమైన ఆలోచన తో పాటూ వారు చెప్పే ప్రతి మాటలు కూడా వాళ్ళ తల్లిదండ్రులు సమాజం ఎక్కువగా ఆకర్షితులకు లోనై వింటారు. కాబట్టి వారిని ఈ సేఫ్టీ అంబాసిడర్లుగా నియమించుకోవడం జరిగింది. వారికి ప్రస్తుతం సమాజం పట్ల ఎలాంటి ముఖ్యమైన విషయాల్లో అవగాహన ఉండాలి అనేది ఆలోచించి ఈ ముఖ్యమైన ఆరు సేఫ్టీ విషయాల గురించి తెలియజేయాలని ఈ ఆరు సేఫ్టీ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

అవి, 1. సైబర్ సేఫ్టీ క్లబ్
2. రోడ్ సేఫ్టీ క్లబ్,
3. ఉమెన్ సేఫ్టీ క్లబ్,
4. ఆంటీర్యాగింగ్ మరియు ఆంటీ డ్రగ్ కమిటీ క్లబ్,
5. సోషల్ రెస్పాన్సిబిలిటీ క్లబ్
6. హెల్త్ అండ్ వెల్నెస్ క్లబ్.

ఇలా ఈ 6 సేఫ్టీ క్లబ్ లో 6గురు విద్యార్థులు, 4 గురు తల్లిదండ్రులు, 1 కళాశాల అధ్యాపకులు లేదా ఫ్యాకల్టీని తీసుకోవడం జరిగింది. ఇలా 21 కాలేజీల నుండి ఈ ఆరు సేఫ్టీ క్లబ్ సుమారు 1000కి పైగా నియమించడం జరిగింది.

ఈ అవగాహన కార్యక్రమం ద్వారా వీరు పూర్తిగా నేర్చుకుని తర్వాత ఈ విద్యార్థులు వారి కళాశాల యందు జరుగు కార్యక్రమాలలో అందరికి ఈ ఆరు విషయాలపై పూర్తి అవగాహన కల్పిస్తారు. తర్వాత ఇలాంటి కార్యక్రమాలు రెగ్యులర్గా చేస్తూ అందరికీ అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. భవిష్యత్తు గురించి ఆలోచించినప్పుడు మన భద్రత గురించి కూడా ఆలోచించాలి అని అందులో అందరూ భాగస్వాములు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన కళాశాల యాజమాన్యం విద్యార్థులకు అందరికి కూడా శుభాభినందనలు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ – జిల్లా ఎస్పీ పబ్లిక్ సేఫ్టీ అంబాసిడర్ అనే కార్యక్రమం ప్రజల కొరకు ఏర్పాటు చేయబడినది, దీనిలో భాగంగా ఆరు అంశాలు కూడా చదువుకునే వయసు నుంచి అవలంబించుకుంటే విద్యార్థిని విద్యార్థులు మంచి నడవడిక తో పాటు తన చుట్టుపక్కల వారిని కూడా అదే పద్ధతిలో నడవడానికి ప్రయత్నిస్తారు. ఎవరైతే విద్యార్థులు ఈ అంబాసిడర్ గా సెలక్షన్ అయినరో వాళ్ళు అదృష్టవంతులుగా భావించి బాధ్యతాయుతముగా మెలిగి మీ కళాశాలలో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా ఈ ఆరు క్లబ్బుల అంబాసిడర్స్ ఆరు విభాగాల్లో పని చేయాలి. జిల్లా ఎస్పీ ప్రత్యేక చోరువతో ఇలాంటి ప్రోగ్రాం చేయడం అనేది జిల్లా ప్రజలు మరియు విద్యార్థిని విద్యార్థులు అదృష్టంగా భావించి బాధ్యత యుతంగా మెలగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ కామారెడ్డి నాగేశ్వరరావు, సిఐలు చంద్రశేఖర్ రెడ్డి, రామన్, ఎస్ఐ లు, గవర్నమెంట్ మరియు ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపల్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కట్టెకోలకు రవీంద్ర భారతిలో ఘన సత్కారం

**అభినందించిన భారత కల్చరల్ అకాడమీ**

**ప్రశంసించిన తెలుగు టెలివిజన్ రచయితల సంఘం**






ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 9:

ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్టు కట్టెకోల చిన నరసయ్యకు హైదరాబాద్ రవీంద్ర భారతిలో శనివారం ఘన సత్కారం లభించింది. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో భారత కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం సంయుక్త నిర్వహణలో ప్రజా కవి కాళోజి కవితల పోటీ సందర్భంగా ప్రముఖ కవయిత్రి ఎస్ రత్నలక్ష్మి నిర్వహణలో నిర్వహించిన కవి సమ్మేళనంలో కట్టెకోల పాల్గొని 'యుద్ధం ప్రశ్నార్థకం' శీర్షికన రచన చేసిన కవితను ఆలపించారు. ప్రపంచ దేశాలలో జరుగుతున్న యుద్ధాల అమానవీయ చర్యలను ఉదాహరిస్తూ ప్రజలను ఆలోచింపచేసే విధంగా రచన చేశారని పలువురు అభినందించారు. కవి సమ్మేళనం అనంతరం భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ వ్యవస్థాపక అధ్యక్షులు నాగబాల సురేష్ కుమార్, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం అధ్యక్షులు ఇనుముల ప్రేమ్ రాజు, నిర్వహణ కార్యదర్శి, శ్రీ మౌనశ్రీ మల్లిక్ చైర్మన్ సాధనాల వెంకటస్వామి నాయుడు, హైకోర్టు న్యాయవాది ఫణిందర్ రావు, రఘునందన్ రావు తదితరులు కట్టెకోలను మెమెంటోతో ప్రశంసా పత్రం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నరసయ్యను భారత్ కల్చరల్ అకాడమీ, తెలుగు టెలివిజన్ రచయితల సంఘం నిర్వాహకులు అభినందించారు.

## అన్నదానంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు

నీలగిరి వార్త కరీంనగర్:-



కరీంనగర్ పట్టణంలో ఈరోజు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఆర్యవైశ్య మహాసభ కరీంనగర్ పట్టణ అధ్యక్షులు నంగునూరి రాజేందర్ గుప్తా. ఈ సందర్భంగా నంగనూరి రాజేందర్ గుప్త మాట్లాడుతూ అన్ని దానాల కంటే అన్నదానం పరమ పవిత్రమైనదని. కరీంనగర్ పట్టణంలో వైద్యానికి వచ్చే ప్రతి పేద వైశ్యునికి ఉచితంగా అన్నదానం చేస్తామని మరోసారి తెలియజేయడం జరిగింది.



## సమగ్ర కులగణన సర్వేకు సహకరించండి ధర్మ సమాజ్ పార్టీ

నాంపల్లి నీలగిరి వార్త నవంబర్ 09:



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనా సర్వేను మండల ప్రజలందరు సహకరించాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ మహారాజ్ కోరారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులగణన సర్వే భారత రాజ్యాంగ ముల సిద్ధాంతం పై ఆధార పడిందని తెలిపారు. ప్రభుత్వం సర్వే రిపోర్ట్ నీ త్వరగా తెప్పించి రాష్ట్రం లో రాజకీయ,ఆర్థిక, సంపదలో సామాజిక న్యాయాన్ని 90శాతం వున్న బీసీ ఎస్సీ ఎస్టీ ల కులాలందరికి సమానంగా పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నికి ఆయన డిమాండ్ చేశారు.

## తబ్లిగీ జమాత్' సభ కోసం స్థల సందర్శన



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సారంగాపూర్‌లో జనవరిలో జరిగే తబ్లిగీ జమాత్ ఇస్తేమా సభ కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ శనివారం స్థలాన్ని పరిశీలించారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి సుమారు రెండు లక్షల మంది ముస్లింలు హాజరవుతున్నందున ప్రభుత్వం నుంచి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట విద్యుత్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఉన్నతాధికారులు ఉన్నారు.